VISALAANDHRA, VIJAYAWADA - 4' Phone 396 • Regd No. H- 203

విశాలాంధ్ర

7.1967

సంపుటి 15 సంచిక 5] విజయవాడ • 7-4-1965 బుధవారం [4 పేజీలు 8 పై:

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15.50	17·00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2·65	2 90

మీకిష్టమైన నూనెలలోనానబెట్టబడు
కాశ్మీర్-కుసుమం
కేశములను పెరిగించును అకాలనెరపును మాన్పును.
చరుమ ఉపద్రవములకు సాంటలక్స్ మలాము చరుమ అపాయములకు
"కొడి" శ్రేష్ఠమైన ఉదువత్తులు సువాసనలు
నంజనగూడు పండ్లపొడి & అపూర్వ ఔషధములు ••
మా స్టాకిస్టులుగా వుండటం మీ కిష్టమేనా ?

60 వేలు వెలచేసే మంచినీటి గొట్టాలు రు 3500 లకే విక్రయం

విజయనగరం మున్సిపల్ కౌన్సిల్ అక్రమచర్య; విక్రయంచెల్లనేరదని కోర్టుతీర్పు

(విశాలాంధ్ర విలేకరి)

విజయనగరం, ఏప్రిల్ 6

సుమారుగా రు 60 వేల ఖరీదుచేసే మున్సిపల్ మంచినీటి గొట్టాలను కేవలం రు 3500 లకు విక్రయించిన విజయనగరం మున్సిపల్ అధికారుల చర్యను విమర్శిస్తూ, అందుపై చేయబడిన మున్సిపల్ కౌన్సిల్ తీర్మానాన్ని రద్దుచేస్తూ, విజయనగరంజిల్లా మున్సిఫ్‌కోర్టు తీర్పు ఇచ్చింది ఈ విక్రయం చెల్ల నేరదని కూడా తెలిపింది.

విజయనగరం మున్సిపల్ కౌన్సిల్ 10-3-64 తేదీన నెల్లిమర్ల వాటర్ వర్క్సుకు సంబంధించిన మంచినీటి గొట్టాలను (విజయనగరంనుండి నెల్లిమర్లవరకు 8 మైళ్ళు) శ్రీ పుత్తిరెకల నటరాజ అనే విజయనగరం అవరాల వర్తకుని కిచ్చుటకు రు 3 500 లకు టెండరును ఆమోదించింది

ఈ టెండరుప్రకటన ఎవరికీ తెలియకుండా జరిగినదనీ, ప్రజల ధనం దుర్వినియోగం అవుతున్నదనీ, దీనిని 10 వేల రూపాయలకు తాను కొంటాననీ తెలుపుతూ, వెయ్యి రూపాయల చెక్కును ధరావతుగా మున్సిపాలిటీ వారికి పంపుతూ శ్రీ పేర్ల రామారావుగారు అభ్యంతరం పంపారు. దీనిని ఖాతరు చేయకుండా తీర్మానం అమలు జరుపుటకు యింజనీరు శ్రీ దావరి రామారావుగారు ప్రయత్నించారు.

దీనిపై శ్రీ పేర్ల రామారావు వగైరాలు విజయనగరం జిల్లా మున్సిఫ్ కోర్టులో 15-4-64 తేదీనకేసుపెట్టి, ఇంజంక్షన్ ఆర్డరు పొంది టెండరు అమలు జరుగకుండా చేశారు.

ఈ గొట్టాలు 1911 లో విజయనగరం వాటర్ వర్క్సు నిర్మించిననాటినుండి పనిచేస్తున్నది. 1956 లో కొత్త గొట్టాలను వేసినందు వలన యివి నిరుపయోగంగా వున్నవి. అందువల్ల టెండర్లు పిలచి అమ్మివేయవలసినదిగా 11-11-63 న కౌన్సిల్ తీర్మానించింది.

ఈ తీర్మానం ప్రకారం టెండర్లు పిలిచారు కాని టెండరును ఒక్క 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో మాత్రమే ప్రకటించారు శ్రీపుత్తిరెకల నటరాజు అనేవారి ఒకే ఒక టెండరు వచ్చిందని 10-3-64 న కౌన్సిల్ ఆమోదించింది.

కౌన్సిల్ వారికి యీ పైపుల విలువను తెలుపుతూ వ్రాతపూర్వకంగా ఏ విధమైన అభిప్రాయాన్నిగాని ఆ యింజనీయరు తెలుపలేదు

తీర్పు

గొట్టాలను సుమారు 400 టన్నులు వుంటుందనీ జాయింట్లవద్ద వున్నటువంటి సీసంతో కలిపి మొత్తం కనీసం రు 60 వేల రూపాయల వరకు (ఖర్చులతో) విలువ వుంటుందనీ వాది చెప్పిన అభిప్రాయాన్ని కోర్టువారు అంగీకరించారు. కనీసం (ఖర్చులు వినా) రు 25 వేలకంటే తక్కువకు దీనిని అమ్మడం సరియైనది కాదనీ పత్రికా ప్రకటన కూడా సక్రమమైనది కాదనీ వారన్నారు. దీనిని, రు. 3,500 లకు బహిరంగ వేలం వేయకుండా కుంభకోణంతో విక్రయం జరిగిందనీ, యీ విషయంలో మున్సిపల్ అధికారుల చర్యలు అనుమానాలకు దారి తీసినవిగా వున్నవనీ కోర్టువారు భావించారు కౌన్సిల్ చేసిన తీర్మానం మున్సిపల్ చట్టంలో స్టాట్యూటరీ రూల్సుకు విరుద్ధమనీ, అందువలన యీ తీర్మానం చెల్లనేరదనీ కోర్టువారు అభిప్రాయపడ్డారు. ఇందుకై ఖర్చులను కూడా మున్సిపాలిటీవారు నాటికి చెల్లించుకోవలసినదిగా 31-3-65 తేదీన జిల్లా మున్సిఫ్ శ్రీ యం నాగభూషణరావుగారు తీర్పు చెప్పారు.

ఈ కేసు అంతమయేవరకు మున్సిపల్ కమిషనరు ఇంజనీయర్లు ఎవరూ హాజరు కాలేదు (డ్రాఫ్టుమెన్ శ్రీ అంజనేయమూర్తి గారు హాజరైనారని తెలుస్తూ వున్నది.)

ఈ కేసులో వాది తరపున శ్రీ జి వి ఎస్ మూర్తి, శ్రీ జి. రెడ్డిగార్లు, మునిసిపాలిటీ తరపున శ్రీ యస్ యస్ రాజు, శ్రీ పంతుల నరసింగరావుగార్లు వాదించారు. కేసు పూర్తి అయేవరకు సంవత్సర కాలం పట్టింది.

ఈ విషయాన్ని అసెంబ్లీలో విశాఖజిల్లా కొండకర్ల నియోజకవర్గం కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ పి. వి. రమణగారు మంత్రి దృష్టికి తేవడం మంత్రి అస్పష్టమైన సమాధానం చెప్పటం కూడ జరిగింది. (వి. వి.)

ఎరువుల పరిశ్రమకు కేంద్రం వేజ్ బోర్డు

ఏర్పాటుచేస్తూ లోక్‌సభలో కార్మికమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 6

భారీ రసాయనాల, ఎరువుల పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం ఒక వేతనసంఘాన్ని నియమించింది.

ఈ బోర్డు కార్యాలయం మద్రాసులో వుంటుంది.

ఐ. యన్. టి. యు సి తరపున ఒకరూ, ఏ. ఐ. టి. యు. సి తరపున ఒకరూ యీ బోర్డులో కార్మిక ప్రతినిధులు వుంటారు.

కార్మిక మంత్రి యీ విషయాన్ని నేడు లోక్‌సభలో ప్రకటించారు.

విద్యుచ్ఛక్తి పనివారికి త్వరలో వేజ్ బోర్డు

కార్మికమంత్రి హామీ

నాగపూర్, ఏప్రిల్ 5

విద్యుచ్ఛక్తి పరిశ్రమలో పనిచేసే కార్మికుల జీతనాతాల స్థితిని దర్యాప్తు చేసేటందుకు త్వరలోనే కేంద్ర వేజ్‌బోర్డు యేర్పాటుజరుగుతుంది. అని కేంద్ర కార్మికమంత్రి అఖిలభారత విద్యుత్ కార్మికుల ఫెడరేషన్‌ప్రధానకార్యదర్శి శ్రీ.ఎ.బి.బర్ధన్‌కు తెలియ జేశారు.

విద్యుత్కార్మికుల బోనస్ సమస్య గురించి, బోనస్ బిల్లు వచ్చేలోగా న్యాయశాఖ సలహా తీసుకోవడం జరుగుతుందని గూడా మంత్రి ఆయనకు తెలియ జేశారు.

విద్యుత్కార్మికులు మే 16-17 తేదీలమధ్య దేశమంతటా తమ కోర్కెల వారోత్సవం జరపాలని నిర్ణయించిన విషయం పాఠకులకు తెలిసినదే.

ఏలూరులో 'ఇన్‌లాండ్ కవర్ల' కొరత

ఏలూరు, ఏప్రిల్ 6

ఏలూరులో ఏ పోస్టాఫీసులోనూ పదిపైసల ఇన్‌లాండు కవర్లు దొరకడంలేదు గత 15 రోజులకుపైగా ఈ కవర్ల అమ్మకం జరగడంలేదు, స్థానిక పోస్టుమాస్టర్లపై అధికారులకు తెలియ జేసినప్పటికీ ఈ కవర్ల సరఫరా జరగలేదని తెలిసింది. (వి. వి.)

వార్సాలో సోవియట్ నాయకులు

వార్సా, ఏప్రిల్ 5

సోవియట్ యూనియన్, పోలెండ్ దేశాల మధ్య 20 సంవత్సరాలస్నేహసంధినికుదుర్చుకొనే విషయం చర్చించడానికి సోవియట్ నాయకులు బ్రెజ్నెవ్, కొసిగిన్‌లు నేడిక్కడకు వచ్చారు.

పశ్చిమ జర్మనీలో తిరిగి తలఎత్తుతున్న సైనికతత్వాన్ని సోవియట్, పోలెండు దేశాలు రెండూ కలిసి, నిర్మూలిస్తాయని బ్రెజ్నెవ్ ఇక్కడకుచేరగానే రైలు స్టేషన్‌లో తనకు స్వాగతమివ్వడానికి వచ్చిన వేలాది ప్రజలను ఉద్దేశిస్తూ చేసిన ప్రసంగంలో ఉద్ఘాటించారు

"మనం సంతకాలు చేయబోయే యీస్నేహసంధి మనచుట్టువున్న ఇరుగుపొరుగువారితో సత్సంబంధాలు కలుగచేసి, ఉభయ దేశాలమధ్య విశాలమైన భ్రాతృత్వాన్ని పెంపొందింపచేసేదిగానూ, ఐరోపాలో శాంతికి మూలమైనదిగా వుండగలదని నేను ఆశిస్తున్నా"నని శ్రీబ్రెజ్నెవ్ అన్నారు.

"ఈ స్నేహసంధి మన భద్రతకు గట్టి హామీ" అని గోముల్కా అన్నారు సోవియట్ నాయకులకు స్టేషన్‌వద్ద స్వాగతమిచ్చినవారిలో పోలెండ్ పార్టీ కేంద్రకమిటీ ప్రథమ కార్యదర్శి గోముల్కా, మంత్రిత్వ మండలి అధ్యక్షులు క్రిపుక్రివిచ్ తదితర పోలెండ్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు వున్నారు.

ఫైజల్ రాజుతో షేక్ అబ్దుల్లా భేటీ

అమ్మాన్, ఏప్రిల్ 5

మక్కా యాత్రకు వచ్చిన షేక్ అబ్దుల్లాకు నేడు సౌదీ అరేబియా రాజు ఫైజల్ దర్శనమిచ్చారని అమ్మాన్ రేడియో ప్రసారం చేసింది.

వారిసమావేశవివరాలేవీ రేడియో చెప్ప లేదు.

అమెరికా గూఢచారి విమాన ఘటన

సోవియట్ ఇంకా మరవలేదు

మాస్కో, ఏప్రిల్ 6

సోవియట్ యూనియన్‌లో కూల్చివేయబడిన అమెరికా గూఢచారి విమానం పెషావర్‌లోని అమెరికా విమాన కేంద్రం నుంచి బయలుదేరిన విషయాన్ని సోవియటు మరువలేదు

ఈ విషయం సోవియటుకువచ్చిన పాకిస్తాన్ విదేశాంగమంత్రి జడ్. ఏ భుట్టో, సోవియట్ విదేశాంగమంత్రి ఆంద్రీ గ్రోమికోతో మాట్లాడినప్పుడు అర్థం అయింది

ఇతరదేశాలకు వెళ్ళేటప్పు డెవ్వుడూ పాకిస్తాన్ మీదుగా వెళ్ళనేలేదు-అని గ్రోమికోను భుట్టో అడిగాడట

దానికి ఆంద్రీ గ్రోమికో" మే మింకా యు-2 విమానఘటనమరచిపోలేద'న్నాడట.

గారీ పవర్స్ అనే అమెరికా వైమానికుడు నడిపిన అమెరికా గూఢచారి విమానం యు.2 ను సోవియట్ రాకెట్ దళాలు 1961లో కూల్చివేశాయి.

తూర్పు జర్మనీ గుండా పశ్చిమ బెర్లిన్‌కి రాకపోకలను తూర్పు జర్మనీ వారు ఐదవ తేదీని కొంతసేపు ఆపివేసిన తరువాత తిరిగి ప్రారంభ మయాయి.

ఎన్నికల పిటీషన్ల విచారణపై ప్రభుత్వం జాగు

లోక్‌సభలో ప్రతిపక్షసభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఎన్నికల పిటీషన్ల విచారణ పూర్తి చేయటానికి కొంతగడువు పెట్టాలన్న విషయాన్ని న్యాయశాఖమంత్రి లోక్‌సభలో నిరాకరించారు

ఈ సూచన చాలా సార్లు చేయబడిందని అయితే యిది సాధ్యంకాదని కపూర్‌సింగ్ ప్రశ్నకు సమాధానంచెబుతూ శ్రీ సేన్ అన్నారు. ఎన్నికల పిటిషన్లు దాఖలయిచేసిన ఆరు నెలల లోపల విచారణ పూర్తవు తున్నదని, అయితే హైకోర్టులకు, సుప్రీమ్ కోర్టులలో విచారణకు పంపబడిన పిటిషన్లకు మాత్రం యీ గడువు వర్తించదని ఆయన అన్నారు

శ్రీ ఆచార్యరంగా: ఆంధ్రప్రదేశ్ లో యిటువంటి కేసు గత కొన్ని సంవత్సరాలుగా అపరిష్కృతంగావుంది. దానిని విచారించే లోపల ఐదేండ్లగడువు పూర్తవుతుంది. ఈ విషయం ప్రభుత్వానికి మంచి రికార్డును సంపాదించి పెట్టుతుంది

ఈ విషయానికి సంబంధించి ఎన్నికల సంఘం సిపార్సులకు అందజేసిన తరువాత ఎన్నికల చట్టానికి సవరణలు చేసేందుకు ప్రభుత్వం యోచిస్తున్నదని న్యాయశాఖ ఉపమంత్రి జగన్నాథరావు ముందుగా సభకు తెలియచేసారు ఎన్నికల పిటిషన్లకు సంబంధించి హైకోర్టులలో అప్పిలేట్ ట్రిబ్యునల్‌గా చెయ్యాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కపూర్‌సింగ్ ప్రశ్నకు సమాధానంగా శ్రీ రావ్ అన్నారు.

శ్రీ యు యమ్ త్రివేది కాంగ్రెస్‌పార్టీ సభ్యులు ఎన్ని అవినీతికర చర్యలు చేసినా వారిమీద వున్న అనర్హతలను తొలగించుతున్నారు. కాని యితర పార్టీ వారిమీద వున్న యీ అనర్హతలను తొలగించుట అడ్డు కలిగిస్తున్నారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఈ ఎన్నికలలో అర్హతలను విచారించడానికి స్వతంత్రంగా ఒక ట్రిబ్యునల్‌ను యేర్పాటు చేయాలి

ఈ అర్హతలను విచారించడానికి ఒక ఎన్ని~~కల సంఘం వుండాలని శ్రీ సేన్ అన్నారు.~~

ఒక పార్టీ గుర్తుగా వున్న సకలను యింకే సభ్యునకు కేటాయించ కూడదని మొదట సాధారణ ఎన్నికలముందే ప్రభుత్వం నిశ్చయించిందని తమ పార్టీ పతాకానికి దగ్గర పోలిక వున్న గుర్తును కేరళ పోటీ కమ్యూనిస్టులకు యెందుకు కేటాయించారో తనకు తెలియజేయాలని కమ్యూనిస్టుసభ్యుడు ఇంద్రజిత్‌గుప్త ప్రశ్నించారు

ఎన్నికల గుర్తు కేటాయింపుకు ఎన్నికల చీఫ్ కమీషన్‌దే బాధ్యత అని, యీవిధంగా వారు యెందుకు చేశారో ప్రభుత్వాన్ని అడిగే హక్కు తమకులేదని శ్రీ సేన్ సమాధానం చెప్పారు.

బరావలోని పాక్ శాశ్వత ప్రతినిధి అమ్జద్ అలి వర్తక అభివృద్ధి ఉపసంఘం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయారు.

లేమల్లె పొగాకు కార్మికులపై తీవ్రంగా లాఠీఛార్జి

గుంటూరు, ఏప్రిల్ 6

గుంటూరుజిల్లా లేమల్లె నేషనల్ టుబాకో కంపెనీ కార్మికులపై నేడు పోలీసులు జరిపిన తీవ్రమైన లాఠీఛార్జీలో ఇరువురు స్త్రీ కార్మికులకు కాళ్లు విరిగిపోయాయి పలువురకు తీవ్రమైన గాయాలు తగిలాయి.

ఏరోజికి ఆ పాట పాడే అయూబ్

మాస్కో విందులో శాంతియుత సహజీవన సూత్రాల సంకీర్తన

మాస్కో, ఏప్రిల్ 5

లెనిన్ హిల్స్‌మీద వున్న ప్రభుత్వ అతిథి గృహంలో సోవియట్ అధ్యక్షుడు అనస్తాస్ మికోయాన్‌కు నేటిరాత్రి ఆ దేశంలో పర్యటించ వచ్చిన పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ విందు చేశారు విందులో మాట్లాడుతూ శాంతియుత సహజీవన సూత్రాన్ని అన్ని దేశాలూ అనుసరించవలసిందేనంటూ, ఆ విధానాన్ని అనుసరించడంలో మార్గదర్శిగా వున్నదని సోవియటును అభినందించారు.

ఏప్రిల్ 3 న మాస్కోకు అడుగుపెట్టిన పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడే రెండవ పర్యాయం సోవియట్ అధ్యక్షుడు మికోయాన్‌ను కలుసుకున్నారు ఆయన నిన్న బుడాపెస్టులో హంగరీ విమోచన 20 వ వార్షికోత్సవాలలో పాల్గొని నేడొచ్చారు.

టాస్ వార్తాసంస్థ వారి సమావేశాన్ని ఒక సాధారణ వార్తగా చెప్పినట్లు ప్రకటించింది.

"పాకిస్తాన్ అధ్యక్షుడు ఫీల్డు మార్షల్ అయూబ్‌ఖాన్ నేడు సోవియట్ యూనియన్ సుప్రీం సోవియట్ అధ్యక్షవర్గం అధ్యక్షుడు అనస్తాస్ మికోయాన్‌ను కలుసుకొన్నారు. అనస్తాస్ మికోయాన్ తమ క్రెమ్లిన్ గదిలో గౌరవనీయులైన అతిథికి స్వాగతం పలికారు ' అని టాస్ ప్రకటించింది.

ఇద్దరు అధ్యక్షులూ ముఖ్యంగా సోవియట్ పాకిస్తాన్ సంబంధాల గురించే మాట్లాడినట్లు చెప్పబడుతూంది

తమ రెండు దేశాల మధ్యా ఎన్నో విషయాల మీద ఏకాభిప్రాయం కలదని నేటి సంభాషణలతో అర్థం అయినదని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేటిరాత్రి అన్నారు.

సోవియట్ అధ్యక్షుడు మికోయాన్‌కు తాను ఇచ్చిన విందులో మాట్లాడుతూ అయూబ్‌ఖాన్ ఇట్లా అన్నారు

"నిర్మాణాత్మకంగా సహకరించుకొనేటందుకు ఉభయదేశాల నాయకులూ మధ్య మధ్య సమావేశం అవుతూండాలి."

"మన రెండు దేశాల ప్రతినిధులూ శాంతికి అంకితులై వున్నారు. తమ స్థితిని బాగుపరచుకొనాలనే మహోత్తమ కృషిలో లగ్నమయి వున్నారు.

"అందుచేత రెండు దేశాలకూ లాభకరమైన మైత్రీ సంబంధాలను ఏర్పరచుకోడానికి ప్రాతిపదిక లున్నాయి

విందుకు అధ్యక్షుడు మికోయాన్, ఇతర సోవియట్ నాయకులూ వచ్చారు

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ [illegible]

(మిగతా 3 వ పేజీ)

వేమూరు నియోజకవర్గం ఉపఎన్నిక నామినేషన్లు

కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ గోరికపూడి జోసెఫ్

తెనాలి, ఏప్రిల్ 6

గుంటూరుజిల్లా వేమూరు నియోజకవర్గ ఉపఎన్నికలో అభ్యర్థులుగా కమ్యూనిస్టుపార్టీ తరపున శ్రీ గోరికపూడి జోసెఫ్, శ్రీ దుగ్గుల వీరయ్య (గార్డు నామినేషన్) కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ కరణం రామస్వామి నాదరి, స్వతంత్రపార్టీ అభ్యర్థులుగా శ్రీ ఎడ్లపాటి వెంకట్రావు, శ్రీ ఎ లవ శ్రీ సూర్యనారాయణ (గార్డు) నేడు తమ నామినేషన్లను దాఖలు చేశారు. స్క్రూటినీ 8 వ తేదీ, 12 వ తేదీ ఉపసంహరణకు ఆఖరు రోజు మే 2 న ఎన్నిక జరుగుతాయి

మాస్కో ప్రకటనపై పార్టీజాతీయసమితిలో చర్చప్రారంభం

ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల సమావేశంపై శ్రీ డాంగే నివేదిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి నేడిక్కడ సమావేశమై ఇటీవల మాస్కోలో జరిగిన 19 దేశాల కమ్యూనిస్టు పార్టీల సమావేశం జారీ చేసిన ప్రకటనపై చర్చ ప్రారంభించింది

జాతీయసమితిలోని 101 మంది సభ్యులలోను సుమారు 70 మంది నేటి సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశం వారం రోజులపాటు జరుగుతుంది.

మాస్కో సమావేశానికి హాజరైన పార్టీ అధ్యక్షులు శ్రీ డాంగే మాస్కో సమావేశ చర్చలపై నేటి సమావేశంలో నివేదిక సమర్పించారు. కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను సాధించడానికిజరిపినకృషినిఆయనవివరించారు.

కేరళ ఎన్నికల ఫలితాలను, జాతీయ భాషా సమస్యను, దేశంలోని ఆర్థిక, రాజకీయ పరిస్థితిని గురించి కూడా పార్టీ జాతీయసమితి చర్చిస్తుంది.

వియత్నామ్ సమస్యపై భారత ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిలో కానవస్తున్నఊగిసలాటను కూడాజాతీయసమితి చర్చించవచ్చును.

ఈ చర్చలను ఆధారం చేసుకొని వివిధ సమస్యలపై దేశవ్యాప్తంగా సాగించ వలసిన ఆందోళనోద్యమాలను గురించి జాతీయ సమితి నిర్ణయిస్తుంది.

1965 డిసెంబరులో భారత కమ్యూనిస్టు పార్టీ 40 వ వార్షికోత్సవానికి సంబంధించిన కార్యక్రమ వివరాలను జాతీయసమితి రూపొందిస్తుంది.

లారీప్రమాదం: నల్గురి మృతి

రామగుండం దగ్గర

హైదరాబాద్, ఏప్రిల్ 6

కరీంనగర్ జిల్లాలో కమ్మెల్ మంది రామగుండం వైపు పోతున్నలారీ ప్రమాదానికి లోనై అందులోని కూలీలు నలుగురు దుర్మరణం పాలయ్యారు. మరొక 30 మంది గాయపడ్డారు.

మెదక్ జిల్లా కమ్యూనిస్టు సత్యాగ్రహులపై శిక్షలు రద్దు

జిల్లా సెషన్స్ జడ్జి తీర్పు

మెదక్, ఏప్రిల్ 5

1964 ఫిబ్రవరిలో కమ్యూనిస్టుపార్టీ, ఇతర ప్రతిపక్షాలు సాగించిన అధికధరల వ్యతిరేక సత్యాగ్రహ సందర్భంలో 8 మంది సత్యాగ్రహులకు క్రిందికోర్టు విధించిన కఠిన శిక్షలను మెదక్ సంగారెడ్డి జిల్లా సెషన్స్ జడ్జి రద్దుచేసి, వారిని విడుదలచేస్తూ తీర్పు యిచ్చారు.

ఈ సత్యాగ్రహం సందర్భంలో 1964 ఫిబ్రవరి 16 వ తేదీన పోలీసులు సత్యాగ్రహులపై బాష్పవాయువు ప్రయోగించి, లాఠీ ఛార్జిచేశారు. పోలీసులు 13 మంది పార్టీ నాయకులను, సానుభూతి పరులను దేశరక్షణ చట్టం క్రింద ఇతర నిబంధనల క్రింద అరెస్టుచేశారు. కాని మెదక్ క్రింది కోర్టులో ఐదుగురు సత్యాగ్రహులను విడుదల చేశారు కాని 8 మందికి ఒక సంవత్సరం కఠినశిక్ష విధించారు.

ఈ ఎనిమిది మంది మెదక్, సంగారెడ్డి సెషన్స్‌జడ్జి కోర్టులో అప్పీలు చేశారు మార్చి 11 వ తేదీన అప్పీలును అనుమతించారు మార్చి 30 వ తేదీన విచారించి శిక్షలను కొట్టివేశారు. సత్యాగ్రహుల పేర్లు యివి:

1. శ్రీ వై. పుండరీకం (మెదక్‌జిల్లా కమ్యూనిస్టుపార్టీ సహాయ కార్యదర్శి, దేశరక్షణచట్టంక్రింద డిటైన్ చేయబడ్డారు.)
2. శ్రీ రామరెడ్డి (పట్టణ సెక్రటేరియట్ సభ్యుడు)
3. శ్రీ ఎ. నరసింహులు (పట్టణ సెక్రటేరియట్ సభ్యుడు)
4. శ్రీ ఎస్ నారయ్య (పట్టణ కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు)
5. శ్రీ అగమయ్య (జిల్లా కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు) 6) శ్రీ షేక్ ఉస్మాన్ 7) పోతారెడ్డి 8) శ్రీ పోతారెడ్డి (వీరు ముగ్గురు సానుభూతి పరులు)

పిటీషనర్ల తరపున శ్రీ సి. సత్యనారాయణ వాదించారు.

బియ్యం నాణ్యత తనిఖీకి లెబొరేటరీలు

లోక్‌సభలో ఆహారశాఖ ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఆంధ్రప్రదేశ్, మైసూరు, కేరళ, మద్రాసు రాష్ట్రాలలో బియ్యం నాణ్యతను తనిఖీచేసే లేబరేటరీలను యేర్పాటు చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది

ఈ విషయం ఆహారశాఖ ఉపమంత్రినేడు లోక్‌సభలో వెల్లడించారు.

సెంటో సైనిక కూటమి సమావేశంలో పాల్గొనేందుకు బ్రిటిషువిదేశాంగమంత్రి మైకేల్ స్టూవర్టు ఆయిదవ తేదీన ఇరాన్ రాజధాని టెహరాన్ వచ్చారు.

కేరళలో డిటెన్యూలకు అలవెన్సు

తిరువనంతపురం, ఏప్రిల్ 5

కేరళలో డిటెన్యూలుగావున్న 54 గురు పోటీపార్టీ పార్టీనాయకుల కుటుంబాలకు రాష్ట్రప్రభుత్వం జనవరి, ఫిబ్రవరి మాసాలకుగాను నెలకు యాభై రూపాయల చొప్పున అలవెన్సు యిచ్చింది.

లైసెన్సులు, పర్మిట్లు పంపకం గురించి విచారణ కమిషన్

లోక్‌సభలో శ్రీ రంగాసూచన

న్యూఢిల్లీ ఏప్రిల్ 5

లైసెన్సులు, పర్మిట్లు కోటాలు, ఏవిధంగా పంచబడుతున్నదీ విచారించడానికి ఒక కమిషన్ నియమించాలనీ, యిది ఎన్నికల కమిషన్ ప్రాతిపదికపై పనిచేయాలనీ స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎన్ జి రంగా నేడు లోక్‌సభలో సూచించారు.

వాణిజ్యశాఖ గ్రాంటుల పద్దుపై చర్చలో శ్రీ రంగా మాట్లాడుతూ, ఈ కమిషన్‌కు ఎగుమతి సంస్థలను గుర్తించే అధికారం కూడా ఉండాలన్నారు.

నేడే చూడండి!

రాజు -
ఎన్నో పెళ్లిళ్లాడి కన్నెగా కారాగారంలోనే ఉంచి
కొట్టలేని అడుగాగిచిన పెళ్లిలా చేయలేకపోతే
మేము రాచ పుట్టుకే పుట్టలేదు
మంగమ్మ -
మీతో ఒక కొడుకును కని వాడిచేత
మిమ్మల్ని కొరడాతో కొట్టించి ఆడదాని
శీలానికి విలువ ఏమిటో చెప్పించకపోతే
నాపేరు మంగమ్మే కాదు

మంత్రాలతో శపథాలు కయ్యాలతో
వియ్యాలు వింతగా సాగిన మధుర
శృంగార జానపద చిత్రం

డి.వి.ఎస్ ప్రొడక్షన్స్ వారి
మంగమ్మ శపథం
దర్శకత్వం బి.విఠలాచార్య
VIJAYA

రేపే కర్నూలు - విక్టరీ టాకీస్ లో
తేనె మనసులు
తారల పరిచయం
8-4-1965 న మూడు ఆటలకు
ఈచిత్రంలో నటించిన ముఖ్య నటీనటులు
మీకు పరిచయం చేయబడతారు
మీ ఆశీర్వాదాన్ని, ఆనందాన్ని
ఆకాంక్షించే...............
బాబూ మూవీస్
శ్రీ ఫిలింస్
విక్టరీ టాకీస్



ఎపికొలైట్
సింథెటిక్
ఎనామెల్

- అతి త్వరగా ఆరుతది
- ఎక్కువ ఉపరితలానికి ఉత్తమంగా పని చేయునది
- వివిధ రకముల గాఢమైన మరియు లేత రంగులలో లభించును

ఏ ఉపరితలానికైనా పెయింటు
చేయుటకు కావలసినవి
ఏషియన్ పెయింట్స్

విశాలాంధ్ర

విలువ లేని మాటలు

ఆంధ్రను కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఫిర్యాదు చేయగా, అలాంటి అభిప్రాయానికి ఆస్కారంలేదనీ, ఏది యేమైనా రాష్ట్రప్రభుత్వం కోర్కెలను సానుభూతితో పరిశీలించగలననీ ప్రధాని శాస్త్రి హైదరాబాదులో వాగ్దానంచేసి నెల కూడ తిరగకముందే, ఈ చిన్నచూపుకు మరి రెండు ఉదాహరణలు బయటపడ్డాయి.

గత సంవత్సరం మన రాష్ట్రంలో వరదలు వచ్చి విస్తార ప్రాంతాలలో ఇళ్ళు, పంటలు దెబ్బతినడమేకాక రహదారులు, నీటి వనరులు అనేకం ధ్వంసమయ్యాయి వరద పరిస్థితి పరిశీలించడానికి వచ్చిన కేంద్ర జల విద్యుత్ మంత్రి శ్రీ కె యల్. రావు మొత్తం నష్టం 44 కోట్లకు పైబడి వుంటుందని అంచనా వేశారు, క్లిష్ట పరిస్థితిని అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం తప్పక సహాయం చేయగలదనికూడ ఆనాడు కేంద్రప్రభుత్వ నాయకులు వాగ్దానం చేశారు.

కాని జరిగిందేమిటి? తక్కిన నష్టం సంగతి అలా వుంచి, కనీసం నీటి వనరులు, రోడ్ల మరమ్మత్తుకై తాము ఖర్చు చేసిన 4½ కోట్ల రూపాయలైనా ఇవ్వవలసిందిగా రాష్ట్రప్రభుత్వం చేసిన అభ్యర్థనను కేంద్రం నిరాకరించింది.

నిరాకరణే బాధాకరంగా వుండగా, నిరాకరణకు చెప్పుతున్న కారణాలు పుండుపై కారంచల్లేవిధంగావున్నాయి

ఈ నీటివనరులు రాష్ట్రప్రభుత్వం ఆస్తులట, అందువల్ల వీటి మరమ్మత్తుకు సహాయం చేయటానికి నిబంధనలు అనుమతించవట—

కాబట్టి ఏటా తాము వరదబాధితుల సహాయార్థం తాము మంజూరు చేస్తున్న 75 లక్షలతోను, ఆ నిధిలో ఆంధ్ర ప్రభుత్వం వద్ద నిల్వవున్న కోటి 20 లక్షల తోను సరిపెట్టుకొమ్మని కేంద్రం సమాధానం

ఇవి కేంద్రప్రభుత్వం ఆస్తులయితే వీటిమరమ్మత్తుకు రాష్ట్ర ప్రభుత్వం తుత్తించవలసినఅవసరమేముంది? కాదు కాబట్టే తమపై అనుకోకుండా వచ్చిపడిన అదనపు ఖర్చు భరించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది

రెండవది ఏటా వరద బాధితుల సహాయార్థం ఇచ్చే డబ్బు మన రాష్ట్రానికి మాత్రమే కేంద్రం ఇవ్వటంలేదు అన్నిరాష్ట్రాలకు మామూలుగా కేంద్రం ఇస్తున్నట్లే మన వాటాగా 75 లక్షలు ఇస్తున్నది నిరుడు వచ్చిన వరదలు అసాధారణమైనవి. రాష్ట్రాన్ని విపరీత నష్టానికి గురిచేసినవి కాబట్టి ఇలాంటప్పుడే కేంద్రం ప్రత్యేక మొత్తం మంజూరు చేయవలసిన అవసరమేర్పడింది.

స్థానికాభివృద్ధి పథకాలు మొదలుకొని ఎన్ని కార్యక్రమాలకు కేంద్రం గ్రాంట్లు మంజూరు చేయడంలేదు? రహదారుల నీటి వనరుల మరమ్మత్తు విషయంలోనే నిబంధనలు అడ్డు వచ్చాయా? ఒకవేళ అలాంటి నిబంధనలే వున్నప్పటికీ పరిపాలనా సౌలభ్యంకోసం నిబంధనలున్నాయా? నిబంధనలకోసం పరిపాలన సాగుతున్నదా?

కాబట్టి సహాయం నిరాకరించటానికి ఏదోసాకు అవసరమయింది కాబట్టి సైంధవులులా నిబంధనలు అడ్డుపడుతున్నవనే వాదన తెస్తున్నారని స్పష్టమవుతున్నది.

పన్నుల రూపంలో ప్రజలనుండి వసూలుచేసే మొత్తంలో అత్యధిక భాగం తమ చేతుల్లో వుంచుకొన్నందువల్లనే రాష్ట్రప్రభుత్వాలు చిన్నపనికి, పెద్దపనికి కేంద్రంపై ఆధారపడే పరిస్థితి ఏర్పడిందనే విషయం కేంద్ర ప్రభుత్వానికి తెలియదా?

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రకు చేస్తున్న అన్యాయానికి అణు విద్యుత్ కేంద్ర స్థాపన సమస్య రెండవ ఉదాహరణ

ఆంధ్రలో అణువిద్యుత్‌కేంద్రాన్ని ప్రస్తుతం నెలకొల్పే ప్రతిపాదన ఏదీ లేదని శాస్త్రి నిన్న లోక్‌సభలో చేసిన ప్రకటనద్వారా ఇక ఇప్పట్లో ఈ విషయమై ఆశ పెట్టుకోవద్దని ఆయన మనకు చెప్పుతున్నారు

ఆంధ్రలో అణు విద్యుత్ కేంద్రం నెలకొల్పవలసిందిగా కేంద్రాన్ని ఆంధ్ర ప్రభుత్వం అభ్యర్థించింది అణు విద్యుత్‌కేంద్ర స్థాపనకై ఎన్నికచేసిన మూడు స్థలాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి కాని అణు విద్యుత్ శాఖవారు నియమించిన కమిటీ దీన్ని మద్రాసులో నెలకొల్పాలని సిఫారసు చేయగా కేంద్రం వెంటనే కమిటీ సిఫార్సును ఆమోదించి, అందుకు సన్నాహాలు ప్రారంభించింది

ఆంధ్రప్రదేశ్ అణువిద్యుత్కేంద్ర స్థాపనకు అనువైన స్థలం కానేకాదంటే ఈ విషయంలో పేచీ లేదు కాని అందుకు తగిన స్థలాలలోఆంధ్ర ఒక్కటని కమిటీ అభిప్రాయపడింది. అలాంటప్పుడు దేన్నిబట్టి స్థలనిర్ణయం జరగాలి? ఏ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరతవుందో ఆ రాష్ట్రానికి ఈ విషయంలో ప్రాధాన్యత ఇవ్వాలి.

విద్యుచ్ఛక్తి వినియోగంలో అట్టడుగునవున్న ఆంధ్రను కాదని, మద్రాసు రాష్ట్రంలో దీన్ని నెలకొల్పాలని నిర్ణయించడం పక్షపాతం కాదా?

విద్యుచ్ఛక్తి విషయంలోమద్రాసు పరిస్థితి ఏమిటి? రామగుండం విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని కాదని స్థాపించిన నైవేలి థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రం ఉత్పత్తి చేసే విద్యుత్తును సైతం పూర్తిగా వినియోగించుకొనే స్థితిలోలేదు. అంటే అవసరాలకు మించి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతున్న రాష్ట్రానికే అణువిద్యుత్ కేంద్రాన్ని కూడ కట్టిపెట్టారన్నమాట.

ఈ రెండు ఉదంతాల తరువాత ఆంధ్రరాష్ట్రం కోర్కెలను సానుభూతితో పరిశీలించగలనని శ్రీ శాస్త్రి హైదరాబాదులో ఇచ్చిన వాగ్దానానికి విలువ ఏముంది?

వ్యాఖ్యలు-విమర్శలు

అమెరికా యుద్ధోన్మాదులు ప్రపంచశాంతికి తెస్తున్న ముప్పు

"ఓ అధ్యక్షా! దేవునికోసమైనా ఈ దుష్కార్యాన్ని ఆపండి"

అంటూ 2500 మంది ప్రొటెస్టెంటు కాథలిక్ శాఖలకు చెందిన క్రిస్టియన్ మతాధిపతులు, యూదు మతాధికారులు న్యూయార్క్ టైమ్స్ పత్రికలో ప్రకటనచేశారు ఈ విజ్ఞప్తిపైన ఆ యా మత ప్రముఖులందరి సంతకాలు వున్నాయి

అమెరికా తనతప్పును తెలిసికొని, వియత్నాంనుండి తన సేనలను ఉపసంహరించాలనీ, కాల్పులను విరమించాలనీ వారు కోరారు, అలా జరగక ప్రస్తుత దివాళాకోరు విధానమే కొనసాగితే "అణుయుద్ధానికి దారితీసే ప్రమాదముందని ఎలుగెత్తి చాటారు.

మానవజాతి శ్రేయస్సుకోరే ప్రతివారూ—ఆస్తికులైనా, నాస్తికులైనా—ఎలాంటి తారతమ్యం లేకుండా కోరవలసిందే.

లేకపోతే తమదేశానికి [illegible]వేలమైళ్ళ దూరానవున్న దక్షిణ వియత్నాంలో అమెరికా జోక్యమెందుకు?

తమ తాబేదారీ ప్రభుత్వాన్ని నిలబెట్టేందుకు పదకొండు సంవత్సరాలుగా అమెరికా సామ్రాజ్యవాదులు వందలకోట్ల డాలర్లధనాన్ని మారణ యుద్ధాలకు [illegible] తున్నారు అయినా వియత్నాంప్రజల్లో నూటికిఒకరైనా అమెరికా తాబేదార్లను బలపరచడం లేదు. అందుచేతనే గతకొంది నెలల్లోనే దక్షిణవియత్నాంలో ఎన్నో ప్రభుత్వాలు కూలిపోయాయి రాజధానీ నగరం సైగాన్ సమీపంలో సైతం దేశభక్త గెరిల్లాదళాలు దెబ్బతీస్తున్నాయి.

అమెరికన్ విమానాశ్రయాలపైన, ఆయుధగారాలపైన వియత్‌కాంగ్ దళాలు దాడిచేసి సామ్రాజ్యవాదులను తాబేదార్లను ముప్పుతిప్పలుబెట్టి మూడు చెరువుల నీళ్ళు త్రాగించుతున్నాయి. 20 వేలకుపైగావున్న అమెరికన్ యుద్ధనిపుణులను విమానదళాలను, సప్తమ నౌకాదళం వగైరాలన్నిటినీ జనరల్‌మాక్స్‌వెల్ టైలర్ రంగంలో దించినా అమెరికా లక్ష్యం సుతరాం నెరవేర లేదు.

* * *

వందలకొలదీ చదరపుమైళ్ళ అడవులను భస్మీపటలంచేసినా నానాటికి విజృంభించుతున్న గెరిల్లా దళాల ధాటికి తట్టుకోలేక కొత్త పన్నాగం వేశారు అమెరికన్ "యుద్ధ" తంత్రజ్ఞులు!

ఉత్తరవియత్నాంలోని పీపుల్స్ డిమాక్రటిక్ ప్రభుత్వం నిత్యం తోడ్పడటంవల్లనే గెరిల్లా దళాలు విజృంభించగలుగుతున్నాయనీ తమ తాబేదారీ ప్రభుత్వం నిలబడలేక పోతున్నదనీ వితండవాదం లేవదీశారు వియత్‌కాంగ్ గెరిల్లా దళాలు తీసే దెబ్బలకు ప్రతీకారంగా ఉత్తర వియత్నాం సైనిక స్థావరాలపైన, విమాన నౌకా కేంద్రాలపైన విమాన దాడులు చేస్తామని అమెరికా అధికారులు ప్రకటించారు గత రెండు నెలలుగా ఈ దుర్మార్గ తతంగం నడిచింది.

కాని అమెరికా ఆశించిన ఫలితం మాత్రం చేకూరలేదు సరికదా! అమెరికా విమానదాడులను ఆపుచేయకపోతే ఉత్తర వియత్నామ్ రక్షణకు అన్నివిధాల సహాయపడతామని సోవియట్ ప్రధాని కొసిగిన్ ప్రకటించారు. సోవియట్ సైనిక ప్రవీణులు అనేకమంది తాము వలంటీర్లుగా ఉత్తర వియత్నాం దేశరక్షణలో పాల్గొనేందుకు అవకాశమివ్వాలసిందిగా తమను కోరుతున్నారని కూడ సోవియట్ ప్రభుత్వం ప్రకటించింది.

ఈ విధంగా అనేక సంవత్సరాలుగా అమెరికా జోక్యం ఫలితంగా రగులుతున్న వియత్నాం అంతర్యుద్ధం ఉత్తర వియత్నాంపై అమెరికా విమానదాడుల ఫలితంగా మరింత తీవ్రరూపం దాల్చింది. ఎన్నిడాలర్లను అమెరికా పోల్పోసినా దక్షిణవియత్నాం తాబేదారులగతి మెరుగుపడలేదు, మొన్న ఏప్రిల్ నెలారంభంలో సైగాన్ నగరంలోని అమెరికా రాయబార కార్యాలయ భవనంపై బాంబుపడిఅనేక మంది అమెరికన్లు, వారి తాబేదార్లు హతమయ్యారు.

రెండోవైపున ఉత్తర వియత్నాంపై దాడి చేస్తున్న అమెరికన్ విమానాలకు ప్రతిఘటన తీవ్రమయింది. గత మూడురోజుల్లో యాభైకి పైగా అమెరికన్ విమానాలు కూలిపోయాయి, ఉత్తర వియత్నాం రక్షణలో సోవియట్ సహాయంగా పంపిన మిగ్ విమానాలు పాల్గొనడం వల్లనే అమెరికన్లకు ఈ ప్రాయశ్చిత్తం జరిగిందని వార్తలు వస్తున్నాయి.

* * *

అమెరికా రక్షణమంత్రి మెక్‌నమారా చదరంగసైన్యాధ్యక్షులు,యుద్ధనిపుణులు ఈమధ్యనే ఇక కేవలం విమాన దాడులపై ఆధారపడటం వల్ల లాభంలేదనీ, 3 లక్షల 50 వేల అమెరికన్ సైన్యాలను వియత్నాంకు పంపక తప్పదని అధ్యక్షుడు జాన్సన్‌కు సలహాయిచ్చారనీ, సుప్రసిద్ధ పత్రికా రచయిత వాల్టర్ లిప్మన్ తెలుపుతున్నారు. రిజర్వు దళాలను సమీకరించైనా సరే అమెరికన్ సైన్యాలను దింపాలని విదేశాంగమంత్రి డీన్‌రస్క్ ఒత్తిడి చేస్తున్నాడట

ఈ విధంగా కొరియా యుద్ధం లాంటి ఊబిలో క్రమంగా అమెరికా దిగుతోంది. అపుడు జనసామాన్యం తీర్మానం చేయించి అమెరికా ప్రపంచంలో కొందరినైనా మోసం చేయగలిగింది. కమ్యూనిజం విస్తరణను అపుచేయడానికే తాము దక్షిణ కొరియా రక్షణకు దిగుతున్నట్లుగా అమెరికా ప్రజల్లో చాలా మందిని దగాచేయగలిగింది.

కాని ఇతర సామ్రాజ్యవాద సహోద్యాయుల తోడ్పాటు లభించినప్పటికీ, దేశంలో జాతీయ మదహంకారాన్ని రెచ్చగొట్టగలిగినా దాదాపు కన్ను లొట్టబోయినట్లుగా ఎంతో నష్టపడి, కొరియా ఊబినుండి చివరకు అమెరికా బయటపడింది.

ఇపుడు అమెరికా ప్రపంచ దేశాలన్నిటి నుండి పూర్తిగా వేరు పడిపోయింది. అట్లాంటిక్ కూటమి సహోద్యాయులైన ఫ్రాన్స్, బ్రిటన్లు సైతం అమెరికాను బలపరచడం లేదు. పొరుగుదేశం కెనడా సైతం విమాన దాడులను అపుచేసి, ఉత్తర వియత్నాంతో రాయబారాలు ప్రారంభించాలని అమెరికా ప్రభుత్వాన్ని కోరింది.

వియత్నాంలో జోక్యం కలిగించు కోడానికి అమెరికన్ పార్లమెంటు సభ్యులు కూడా చాలమంది వ్యతిరేకించు తున్నారు. ప్రజలంతా కొరియా యుద్ధ అనుభవాలను గుర్తు చేసుకొని ఎందుకొచ్చిన బెడదని నిరసించుతున్నారు.

అమెరికన్ ప్రజాస్వామ్య శక్తుల వ్యతిరేకతకు మరొక నిదర్శనమే 2500 మతాధిపతుల ప్రకటన, దాని పత్రికలు కూడ వియత్నాంలో అమెరికా చేస్తున్న [illegible] ఖండించుతున్నాయి

కేవలంయుద్ధోన్మాదులైన అమెరికన్ సేనానులుమాత్రం వియత్నాం యుద్ధంపర్యవసానమే భవిష్యత్తులో "విముక్తి యుద్ధాలకు" మార్గదర్శకంకాగలదని,అధ్యక్షుడు జాన్సన్‌ను ప్రోత్సహించుతున్నారు.

ఇప్పటికే అనవసరంగా వియత్నాంలో జోక్యం కలిగించుకొని, నడుంలోతు ఊబిలో అమెరికా దిగబడిపోయింది. పెద్దరాజ్యమనే అహంకారంతో యుద్ధోన్మాదుల సలహా ప్రకారం నడిస్తే యుద్ధరంగాన్ని విస్తరించే యావత్తు మానవజాతి క్రోధానికి గురవుతుంది; పరాభవం ఎలాగూ తప్పదు.

అలాగాక అమెరికన్ ప్రజాస్వామ్యవాదులు కోరుతున్నట్లుగా వియత్నాం వూబినుండి ఇప్పటికైనా బయటపడితే ప్రతిష్ఠపోయినా, కొంతవరకైనా పరువు దక్కుతుంది.

ప్రతిపక్షం విజయాలు-2

శాసనసభావేదికపై నిరూపించబడిన మంత్రుల అవినీతి, అధికార దుర్వినియోగం

శ్రీ పరకాల పట్టాభిరామారావుగారు

గృహనిర్మాణబోర్డు యిళ్ళకేటాయింపులో ఆ శాఖమంత్రి శ్రీ అల్లాటి వెంకట్రామయ్య జరిపిన కుంభకోణాన్ని శాసనసభ బడ్జెట్ సమావేశంలో ప్రతిపక్షం ప్రతిభావంతంగాను, సమర్థవంతంగాను బైటకీడ్చి కాంగ్రెస్ మంత్రులు తమ పదవులను తమ స్వార్థానికి ఏవిధంగా వినియోగించుకుంటున్నారో రుజువు పరచింది. చివరకు మంత్రుల భార్యలకూ అల్లుళ్ళకు, కాంగ్రెస్ నాయకులకు, సినీతారలకు అక్రమంగా కేటాయించిన ఈ ఇళ్ళను తిరిగి స్వాధీనపరస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసనసభలో ప్రకటించడంతో ప్రతిపక్షం అపూర్వ విజయాన్ని సాధించింది ఈ కుంభకోణానికి బాధ్యుడైన మున్సిపల్ శాఖామంత్రి తమ పదవికి రాజీనామాయివ్వాలని ప్రతిపక్షం చేసిన డిమాండు అన్నివిధాలా న్యాయం, సమంజసమని స్పష్టమైంది.

భారత జాతీయోద్యమం, ప్రజా జీవితానికి కొన్ని సత్సంప్రదాయాలను వరవడి దిద్దింది. నిష్కళంకమూ, నిస్వార్థమూ అయిన దేశసేవ, అవి,వ్యక్తిగత జీవితంలో ఉన్నతమైన శీలప్రమాణాలు త్యాగ నిరతి నిరాడంబరత్వం, కుల, మత సంకుచిత భావాలు లేని నిర్మల జాతీయ దృక్పథమూ మున్నగునవి.

కాని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ 17 సంవత్సరాల కాలంలోను ఈ సత్సంప్రదాయాలు హారతి కర్పూరంలా హరించిపోయాయి దేశంలో నేడు అన్ని రంగాలలోను అవినీతి, స్వార్థం అక్రమార్జన,అధికార దుర్వినియోగం, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం విశృంఖల వ్యక్తి జీవితం, కుల, మత కక్షలు విలయతాండవం చేస్తున్నాయి. అందరగొండితనం దేశంలోని 'ప్రధాన పరిశ్రమ'లలో ఒకటిగా తయారైంది.

జాతీయోద్యమంసాధించిన స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగాధికారాన్ని చేబట్టిన కాంగ్రెస్ నాయకులు ఏ ఇతర పరిశ్రమల అభివృద్ధి సంగతి కాకపోయినా ఈ "ప్రధానపరిశ్రమకు ఎక్కడలేని దోహదం చేస్తున్నారు. అందుకు తామే వరవడి దిద్దుతున్నారు కూడా కాంగ్రెస్ మంత్రులు, వారి బంధుప్రీతి, వారి అధికార దుర్వినియోగం గురించి ఆరోపణలు అన్నిరాష్ట్రాలలో నిత్యం వినవస్తూనేఉన్నాయి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశంలో ఈసారి యావత్తు రాష్ట్రాన్ని కదిలించివేసిన అటువంటి ఒక ఉదంతాన్ని ప్రతిపక్షం బైటపెట్టడమేకాక సమావేశం ముగిసేవరకి అది యథార్థమని నిరూపించి, ఘన విజయం పొందింది. ప్రభుత్వం నైతికంగా పరాజయం పొందింది.

నెలరోజులపాటు రాష్ట్రాన్ని కల్లోలపరచిన సమస్య

ప్రారంభంనుండి చివరివరకు శాసనసభ చర్చలలో ఏదో ఒక రోజున ఏదో ఒక రూపంలో ఉదయించిన ఈ సమస్యే గృహనిర్మాణబోర్డు యిళ్ళ కేటాయింపు సమస్య. నెల రోజులపాటు రాష్ట్రమంతటా బస్సులలో, రైళ్ళలో, కార్యాలయాలలో,బజార్లలో ప్రజలు దీనిని గురించి వింతగా చెప్పుకున్నారు శాసనసభ చర్చలను ఎంతో ఆసక్తితో విన్నారు, చదివారు. ప్రతిపక్షవిజయాన్ని హర్షించారు

ఫిబ్రవరి 27న తేదీన శాసనమండలి కమ్యూనిస్టు పక్షనాయకుడు శ్రీ మగ్దుం మొహియుద్దీన్ తొలిసారిగా ఈ విషయాన్ని పత్రికా విలేకరులగోష్ఠిలో బైటపెట్టారు గృహనిర్మాణ బోర్డు, మధ్యరకం ఆదాయం కలవారికి హైదరాబాద్ సంజీవరెడ్డి నగర్ కాలనీలో నిర్మించిన ఆరు యిళ్ళను ముఖ్యమంత్రి భార్య శ్రీమతి రాఘవమ్మ, కేంద్రగనుల ఉక్కు మంత్రి సంజీవరెడ్డి భార్య శ్రీమతి నాగరత్నమ్మ గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ అల్లాటి వెంకట్రామయ్య అల్లుడు డాక్టర్ డి. ఎల్. ఎన్. ప్రసాద్, గృహనిర్మాణబోర్డు సభ్యుడు, కాంగ్రెస్ నాయకుడు అయిన శ్రీ జలగం వెంగళరావు, రాష్ట్రకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శీలం సిద్దారెడ్డి, సినీతార శ్రీమతి జె సంధ్యారాణి గార్లకు ఇచ్చారు. ఇందులో మధ్యరకం ఆదాయాల వారు ఎవరూలేరు. అందరూ ధనికవర్గాలకు చెందినవారే, మంత్రుల భార్యలు అల్లుళ్ళు పెద్దపెద్ద ఆస్తులు స్వంతగృహాలు కలవారే. ఈ ఇళ్ళ కేటాయింపుకై ముందు బహిరంగ ప్రకటన జరగలేదు. ఇళ్ళ నిర్మాణానికి అయిన వ్యయం నిబంధనలకు విరుద్ధంగా రు 26 వేలకు మించిపోయింది

అధికారస్థానాల్లో కూర్చున్నవారిని సంతృప్తి పరచడానికి కాకపోతే ఈ యిళ్ళను హెచ్చు వ్యయంతో ఎందుకు నిర్మించవలసి వచ్చిందని ఎందుకు బహిరంగ ప్రకటన చేయలేదని శ్రీ మగ్దుం ప్రశ్నించారు. ఈ యిళ్ళను తిరిగి యిచ్చివేయాలని డిమాండు చేశారు.

ఈ ప్రకటనకు ప్రభుత్వం ఎట్టిసమాధానం ఇవ్వలేదు మౌనం వహించింది.

మార్చి 1వ తేదీన బడ్జెట్‌పై సాధారణ చర్చను ప్రారంభిస్తూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు మంత్రివరాన్ని ఈ యిళ్ళ కుంభకోణం గురించి నిజానిజయాలు బైట పెట్టవలసిందని అడిగారు. శాసనమండలిలో కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ మగ్దుం మొహియుద్దీన్ కూడ బడ్జెట్‌పై సాధారణ చర్చలో ఈ సమస్యను లేవనెత్తి అధికార స్థానాల్లో కూర్చున్నవారు మధ్య తరగతి ప్రజలకు ఇవ్వవలసిన యిళ్ళను తామే కాజేయడం దారుణమని అన్నారు దీనిపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండు చేశారు. కాని ఉభయసభలలోను ఆర్థికమంత్రిసాధారణచర్చకు సమాధానాలు చెప్పేటప్పుడు ఈ సమస్యను దాటవేశారు. సరియైన సమాధానం ఇవ్వలేదు

ఈలోగా ప్రతిపక్ష సభ్యులు, పత్రికా విలేకరులు హైదరాబాద్ [illegible] రోడ్డును ఆనుకొని నడిబొడ్డు స్థలంలో ఇతరయిళ్ళకు భిన్నంగా ప్రత్యేకంగా నిర్మించిన ఈ 6 ఇళ్ళను పరిశీలించి వచ్చారు. పత్రికలలో ఫోటోలుసహా ప్రచురింపబడినాయి రాష్ట్రమంతటా ఈ యిళ్ళ సమస్య పాకిపోయింది, రాజధాని నగరంలో, జిల్లాల్లో ఎవరినోటవిన్నా యీ గాథనే.

ప్రజల అవస్థలు; మంత్రుల భోగాలు

ఒక వైపున పట్టణాలలో ఉండటానికి యిళ్ళులేక, అద్దెలు పెరిగిపోయి మధ్యతరగతి ప్రజలు సామాన్య ఉద్యోగులు నానా అవస్థలు పడుతున్నారు. కార్మికులు పేద తరగతులవారు తలదాచుకునేందుకు చోటులేక, మురికిపాకల్లో కాలం గడుపుతున్నారు. మరో వైపున మంత్రులు తమ భార్యలపేర, పెద్దపెద్ద భవనాలను ప్రభుత్వ ధనంతో నిర్మింపచేసుకోవడం, అల్లుళ్ళకు కూడా ఆ భవనాలను కేటాయించడం కాంగ్రెసునాయకులు కూడా అందులో పాలు పంచుకోవడం జరుగుతూందని బాహాటంగా బైటపడింది.

ప్రతిపక్షం సేకరించిన సమాధారం, మంత్రుల అవినీతికి, అధికార దుర్వినియోగానికి తిరుగులేని సాక్ష్యాధారాన్ని సమకూర్చింది

సంజీవరెడ్డి నగర్‌లోని ఈ ఆరు యిళ్ళను కేటాయించినస్థలం, ముందు ప్రభుత్వ ప్రెస్ భవనాలకు ఉద్దేశించబడింది కాని ఆ ప్రతిపాదన మూలకు నెట్టబడింది. మధ్య తరగతి ఆదాయం వారికి యిళ్ళకు 600 గజాల స్థలం నిబంధన ప్రకారం ఇవ్వవలసి ఉంటే ఈ ఆరు యిళ్ళు 1000 గజాలకు మించి ఉన్నాయి, అన్నిటికంటే ముఖ్య విషయం సంజీవరెడ్డి నగర్ మధ్య తరగతి ఆదాయం వారి యిళ్ళ ప్లానులో (లేఅవుట్) ఈ ఆరు యిళ్ళు లేవు. ఈ యిళ్ళు కట్టుబడి అంతా సిమెంటుతో, నాగార్జున సాగర్ నుండి ప్రత్యేకంగా [illegible] తెప్పించిన నాణ్యమైన బొమ్మరాళ్ళు తదితర సామాగ్రితో ప్రత్యేక శ్రద్ధతో నిర్మించబడినాయి

ప్రతిపక్షం ఉభయ శాసనసభలలోను [illegible] లేవనెత్తిన ఈ సమస్యపై మంత్రివర్గం అధికారయుతంగా ఒక ప్రకటన చేయలేని స్థితిలో పడింది.

ప్రతిపక్ష వాదనకు సమాధానం లేదు

శాసన సభలో కాంగ్రెస్ సభ్యులు గృహ

(మిగతా 4 వ పేజీలో)

రైల్వే పనివారికి ప్రత్యేక వేజ్ బోర్డు

అవసరమని రాజ్యసభలో శ్రీ కుమారన్ డిమాండ్

రైల్వే కార్మికులకు ప్రత్యేక వేజ్ బోర్డు నియామకం జరగాలనీ, వారిని ప్రభుత్వోద్యోగులుగా నిర్వచించి, పారిశ్రామిక కార్మికులకు లభించే సౌకర్యాలను నిరాకరించడం సరికాదనీ, ఆంధ్ర కార్మిక నాయకులు శ్రీ పి కె కుమారన్ గతవారం రాజ్యసభలో రైల్వే అప్రోప్రియేషన్ బిల్లుపై ప్రసంగించిన సందర్భంలో డిమాండు చేశారు.

ఆయన తమ ప్రసంగంలో యిలా చెప్పారు.

కొద్దిరోజులుగా రైల్వే కార్మికుల వేజ్ బోర్డు సమస్యపై వాగ్వాదాలు జరుగుతున్నవి. కార్మికమంత్రి అలాంటి బోర్డు అవసరమని భావిస్తున్నారు రైల్వే మంత్రి అదేమీ అవసరం లేదటూ నిన్ననే సభలో ఒక ప్రకటన చేశారు. వేజ్ బోర్డు యేర్పాటు చేస్తే రైల్వే కార్మికులకు యీనాడున్న చాలా సౌకర్యాలు పోతాయని ఆయన అంటున్నారు. వేజ్‌బోర్డు యేర్పాటు చేస్తే కార్మికులు ఎందుకు నష్టపడతారో బోధపడకుండా వుంది.

ఐ యన్ టి యు సి ఆల్ఇండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ కూడా వేజ్ బోర్డు కావాలని డిమాండు చేస్తున్నది.

పేకమిషన్, వేజ్‌బోర్డు

పేకమిషన్‌కు వేజ్‌బోర్డుకు మధ్య వున్న వ్యత్యాసాన్ని రైల్వేబోర్డు, మంత్రిగారు గమనించినట్లులేదు. గత రెండు పేకమిషన్ల అనుభవమే తీసుకుందాం పేకమిషన్ సిఫార్సులు అమలుజరిగాక అందులో అనేక లోపాలు వెల్లడైనవి. వాటి పర్యవసానాలు గురించి నిరంతరం సంప్రదింపులూ సమాలోచనలూ సాగాయి.

సంప్రదింపులకమిటీ పేకవర్ణ ట్రిబ్యునల్ సురేమేమో ఏర్పాటు జరిగాయి రెండో పే కమిషన్ నియామకం జరిగింది అందులో మరికొన్ని లోపాలు జరిగాయి అవి ఈనాటికీ పరిష్కారంకానేలేదు పేకమిషన్ పనివారి నైపుణ్య స్థాయులను, పనితీరు మొదలైన వివరాలను సరిగా దర్యాప్తు చేయలేక పోయింది వేజ్‌బోర్డులో అయితే కార్మిక ప్రతినిధులు రైల్వేబోర్డు ప్రతినిధులూ ఎవరో ఒక స్వతంత్ర వ్యక్తి ఛైర్మన్‌గానూవుంటాడు వేజ్‌బోర్డు లోనైతే పైటివారి సాంకేతిక సలహాలు తీసుకొనే అవకాశమూ వుంటుంది. పే కమిషన్‌లో అవి వుండవు మొదటి పే కమిషన్‌లో శ్రీ గురుస్వామిగారున్నారనుకోండి. రెండో పే కమిషన్‌లో హెచ్చుమంది ఎన్నికల్లో ఓడిన వ్యక్తులను చేర్చారు కమిషన్ చేసిన నిర్ణయాలతో పరిస్థితి మరింత అధ్వాన్నమైంది.

వేజ్ బోర్డులు

పారిశ్రామిక శాంతి

వేజ్‌బోర్డ్ అనేది నిర్వాహకులకూ, పనివారికి మధ్య సమస్యలపరిష్కారాలకు సరైనవేదిక వేజ్‌బోర్డులు ఏర్పాటు పారిశ్రామిక శాంతికి గణనీయంగా తోడ్పడిందనేది కార్మిక మంత్రిత్వశాఖ అనుభవం. అయితే, పారిశ్రామిక శాంతి నిర్వహణలో వ్యత్యాసం వుండవచ్చు ఈఅనుభవాలన్నింటి దృష్ట్యా రైల్వే కార్మికులకు ప్రత్యేక వేజ్‌బోర్డు అవసరమని చెబుతున్నాను

రైల్వే కార్మికులు ఉద్యోగులా?

రైల్వే పనివారు ప్రభుత్వ ఉద్యోగులనే ఒక వాదన వుంది. రైల్వే పనివారిని ప్రభుత్వోద్యోగులుగా ఎలా నిర్వచిస్తున్నారో బోధపడకుండావుంది. గ్రామ పంచాయతీబోర్డు ప్యూన్‌ను ప్రభుత్వ ఉద్యోగి అనడంలో అర్థం వుంది. లోకోషెడ్‌లో బొగ్గుకొట్టే కార్మికుణ్ణి ముందుకుంచలో రైల్వే లైన్ల మరమ్మత్తుచేసే కార్మికుణ్ణి బుకింగ్ క్లర్కునూ, టికెట్ ఎగ్జామినర్ను ప్రభుత్వోద్యోగిగా నిర్వచించడం ఎలా సమర్థనీయం? ప్రభుత్వ పరిపాలనా రంగంలో వారి స్థానం ఏమిటి? రైల్వేలు ప్రభుత్వానికి చెందినంత మాత్రాన, వాటిని ఒక ప్రభుత్వ శాఖక్రింద నిర్వహించుతున్నంత మాత్రాన ఆ పరిశ్రమలో పనివారందర్నీ ప్రభుత్వ ఉద్యోగులని నిర్వచించడం ఎలాపొసగుతుంది?

రైల్వే ఒక వాణిజ్య సంస్థ. అందుకని రైల్వే పనివారికి మిగతా వాణిజ్య సంస్థల్లోనూ పారిశ్రామిక సంస్థల్లోనూ పనిచేసేవారికి లభించే సౌకర్యాలు వర్తించాలి వారికి యీ సౌకర్యాలన్నీ లభించాలంటే వేజ్‌బోర్డు యేర్పాటు జరగాలి.

రైల్వే ప్యాసులు

వేజ్‌బోర్డు యేర్పాటు జరిగితే, రైల్వే పనివారికి ఉచిత ప్రయాణపు ప్యాసుల సౌకర్యం పోతుందనే వాదన. అన్ని దేశాల్లోనూ రైల్వే పనివారికి యిలాంటి ప్యాసుల సౌకర్యం వుంది విమానిక సంస్థల్లో పనివారికికూడా యిలాంటి సౌకర్యం వుంది. అందుకని వేజ్‌బోర్డు యేర్పాటుచేస్తే రైల్వే పనివారికి యీ సౌకర్యం వుండదనడం సరికాదు.

148వ సెక్షన్ క్రింద కేసులు

పారిశ్రామిక శాంతి సమస్యను ప్రస్తావించినప్పుడు మరో విషయం చెప్పాల్సి వుంటుంది అది 148వ సెక్షన్ కేసుల సమస్య ఒక సంవత్సరం 3 మాసాల క్రితం సుప్రీంకోర్టు ఒక తీర్పు యిచ్చింది. ఆ తీర్పు ఇంతవరకు అమలు జరగనే లేదు. రైల్వే మంత్రిత్వశాఖకు కేంద్ర ప్రభుత్వసెక్రటేరియట్‌కు వున్నంత పెద్దరికం వుంది అయినా వారు యీ తీర్పును అమలు జరపలేకపోయారు. ఎన్నడో తొలగించబడిన పనివారిని తిరిగి వుద్యోగాల్లో పెట్టుకోలే

(మిగతా 4 వ పేజీలో)

నేపాల్‌లో చైనా ప్రధాని గౌరవార్థం విందు సమస్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

నేపాల్‌కు చైనా ప్రధాని వచ్చిన సందర్భంగా రాజు యేర్పాటుచేసిన విందు కాట్మండులోని భారతరాయబారి హాజరుకావడంసరైనదేనని విదేశాంగ శాఖమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు

శ్రీ కపూర్‌సింగ్, మరికొందరు సభ్యులు తెచ్చిన ఒక [illegible] దృష్టికి తెచ్చే తీర్మానానికి సమాధానంగా మంత్రి యిది చెప్పారు.

గోవా, డయ్యూ డామన్ ప్రాంతాలలో కొన్ని కులాల వారిని షెడ్యూల్డు కులాలుగా నిర్ణయించేవిషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, సాంఘిక భద్రతా శాఖ డిప్యూటీ మంత్రి నేడు లోకసభలో చెప్పారు.

గోధుమ ప్రొక్యూర్‌మెంటు

వచ్చే రబీపంటనుండి గోధుమ ప్రొక్యూర్‌మెంటు ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తున్నదని, ఆహారశాఖ ఉపమంత్రి లోక్‌సభలో చెప్పారు.

బొగ్గుగనుల్లోపి.ఎఫ్.వర్తింపు

బొగ్గుగనులలోగాని, వాటికి అనుబంధంగా వుండే కోటల్లో పనిచేసే మాలీలకూ, స్వీపర్లకూ,ఫుహాద్యాములకూ ప్రావిడెంటుఫండు చట్టాన్ని వర్తింపజేస్తూ నేడు లోక్‌సభలో ఒక సవరణబిల్లు ప్రవేశ పెట్టబడింది.

గనుల యజమానులనుండి ఉపకార వేతనం పొందుతూ శిక్షణ పొందుతుండే వ్యక్తులకు కూడాయీ సౌకర్యం వర్తింపజేయబడుతుంది.

చిత్రకళాప్రదర్శనకు నికిటా కృశ్చేవ్ రాక

మాస్కో, ఏప్రిల్ 6

సోవియట్ మాజీ ప్రధాని నికిటా కృశ్చేవ్ నేడు ప్రజలముందు కనిపించాడు.

క్రెమ్లిన్ సమీపంలో జరుగుతున్న చిత్రకళా ప్రదర్శనం చూడడానికి ఆయన తన భార్య నీనాతో వచ్చారు.

వెనుకటికన్న కొంచెం చిక్కినట్లు కనిపించారని చూచినవారన్నారు.

8 మంది ప్లెబిసైట్ కార్యకర్తల అరెస్టు

శ్రీనగర్, ఏప్రిల్ 6

ప్లబిసైట్ ఫ్రంట్‌కు చెందిన 8 మంది కార్యకర్తలను కాశ్మీరు పోలీసులు గతరాత్రి అరెస్టు చేశారు రక్షణనిబంధనలక్రింద వీరిని యిక్కడకు నాలుగుమైళ్ళ దూరంలో వున్న పమాక్ గ్రామంవద్ద అరెస్టు చేశారు.

1965—66 విద్యాసంవత్సరంలో కేరళ ప్రభుత్వం ప్రాథమిక తరగతుల్లో చదివే పేద పిల్లలకు 10 లక్షల రూపాయల పఠన గ్రంథాలు వుచితంగా పంపుతుంది.

భారత్‌కు సోవియట్ టాంకులు

న్యూఢిల్లీ ఏప్రిల్ 6

భారత ప్రభుత్వానికి సోవియట్ యూనియన్ సరఫరా చేయటానికి అంగీకరించిన తేలిక రకపు టాంకులు కొన్ని యీ మాసాంతంలో భారతదేశం చేరతాయి మిగతావి ఈ సంవత్సరంలో సరఫరా చేయబడ్తాయి.

గత సంవత్సరం భారత రక్షణమంత్రి వై. బి. చావన్ సోవియట్ వెళ్ళినప్పుడు ఈ టాంకులకు సంబంధించిన వ్యవహారంలో ఆ దేశంతో ఒప్పందం చేసుకున్నారు. భారతదేశం కోరికమీదట కావలసిన 31 సూపర్‌సానిక్ ఫైటర్లను, కొన్ని టాంకులను యివ్వడానికి సోవియట్ అంగీకరించింది.

భారత దేశంలోనే తేలికరకపు టాంకుల తయారీ విషయంపై విదేశాలతో సంప్రదింపులు జరుగుతున్నాయి.

ఆవడిలో తయారవుతున్న మధ్యరకపు టాంకులు యీ సంవత్సరాంతంలో గానీ, వచ్చే సంవత్సరం ప్రారంభంలో కాని తయారుకాగలవు

ఈ టాంకులు బ్రిటిష్ సాయంతో తయారవుతున్నాయి.

చీఫ్ సెక్రటరీల సమావేశం

తూర్పు పాకిస్తాన్ లేఖ

కలకత్తా, ఏప్రిల్ 6

ఉభయరాష్ట్రాల ముఖ్య కార్యదర్శుల సమావేశం విషయం తెలిపే సమాచార పత్రం ఒకటి తూర్పు పాకిస్తాన్ ముఖ్య కార్యదర్శి నుండి పశ్చిమ బెంగాల్ ముఖ్య కార్యదర్శి ఆర్. గుప్తాకు యీరోజు అందచేయబడింది. ఈ సమావేశం ఢాకాలో యీనెల 8న జరగాలని నిర్ణయించినట్లు ఆ సమాచార పత్రంలో వుంది.

ఆ సమాచార పత్రాన్ని కలకత్తాలోవున్న పాకిస్తాన్‌లోని డిప్యూటీ హైకమిషనర్ జైనుద్దీన్ రాష్ట్ర ప్రభుత్వ సచివాలయంలో శ్రీ గుప్తాకు అందచేశారు.

ఢాకాలోవున్న భారత డిప్యూటీ హైకమిషనర్ వి కె. రాయ్ కలకత్తాకువచ్చి పశ్చిమ బెంగాల్ ముఖ్య కార్యదర్శి గుప్తాతో కలుసుకొని సంప్రదించారు. ముఖ్య కార్యదర్శుల సమావేశం విషయం ఉభయులు చర్చించినట్లు తెలుస్తున్నది

కేరళలో ప్రభుత్వ రవాణా కార్మికులచే సమ్మె కొనసాగింపు

త్రివేండ్రం, ఏప్రిల్ 6

కేరళ రోడ్డు రవాణా కార్పొరేషన్ సంస్థ కార్మికుల సమ్మె రెండవ రోజుకూడా కొనసాగుతున్నది. ఈ సంస్థ యూనియన్ నాయకులు కేరళప్రభుత్వ ముఖ్యకార్యదర్శి [illegible] కలుసుకొని తమ కోర్కెలనుగురించి తెలియచేస్తూ తిరువనంతపురంలో కొంతమంది కండక్టర్లపై జులుంచేసిన పోలీసులను బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఆయన ఒప్పుకోక తగిన విచారణ జరుపక యిటువంటి చర్యలను జరపడానికి ప్రభుత్వం అంగీకరించదని ఆయన చెప్పారు.

దురాక్రమణ ప్రతిఘటనకు కమ్యూనిస్టుపార్టీల ఐక్యత

హంగరీ పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో సోవియట్ అధ్యక్షుడు మికోయాన్ ఉద్బోధ

బుడాపెస్టు, ఏప్రిల్ 6

వియత్నామ్ నుండి అమెరికా తనసైన్యాలను ఉపసంహరించుకోవాలనీ, తగాదాలను మరచి "సామ్రాజ్యవాదుల దురాక్రమణ చర్యలను" ప్రతిఘటించేటందుకు కమ్యూనిస్టుశిబిరం ఏకంకావాలనీ సోవియట్ అధ్యక్షుడు మికోయాన్ నేడిక్కడ అన్నారు.

రెండో ప్రపంచ యుద్ధంలో సోవియట్ సైన్యాలు హంగరీని విముక్తం చేసిన ఇరువదవ వార్షికోత్సవం సందర్భంగా హంగరీ పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తూ ఆయనీవిధంగా అన్నారు

"సామ్రాజ్యవాదుల దురాక్రమణ చర్యలను ఐక్యంగా ఎదుర్కొనేటందుకు ప్రపంచ కమ్యూనిస్టు, సోషలిస్టుపార్టీలు తమ ఐక్యతను దృఢపరచుకోవాలి"

వియత్నాంలో కమ్యూనిస్టులే దురాక్రమణ చేశారు

అమెరికా ప్రతినిధి బుకాయింపు

ఐరాస, ఏప్రిల్ 6

వియత్నాంలో కమ్యూనిస్టులే దురాక్రమణకు ఒడిగట్టారనీ, దక్షిణ వియత్నాంలో యేర్పడివున్న చట్టబద్ధ ప్రభుత్వాన్ని బలప్రయోగంద్వారా కూలద్రోసేటందుకు విధ్వంసకచర్యలు అమలుజరుపుతున్నారని నేడు ఐక్యరాజ్యసమితి వేదికపైన అమెరికా ప్రతినిధి ఫ్రాన్సిస్ ప్లింప్టన్ వాదించాడు. ఈ చర్యలు దురాక్రమణగాక మరేమిటని [illegible] పూనుకున్నాడు.

దురాక్రమణను నిర్వచించేటందుకు [illegible] యేర్పరచిన ఉపసంఘంలో ప్లింప్టన్ యీ ప్రసంగంచేశారు.సోవియట్ ప్రతినిధి ఆయన వాదాన్ని గట్టిగా ప్రతిఘటించారు

సోవియట్ ప్రతినిధి నికోలై ఫెడరెంకో అమెరికా అగ్రేసివ్ యుద్ధాన్ని పెంపొందించే ప్రమాద భూయిష్టమైన మార్గాన్ని చేపట్టిందని విమర్శించారు ఈ రంగంలో అమెరికా రగిల్చిన యుద్ధజ్వాలలు ప్రపంచంలోని యితర భాగాలకు విస్తరించే ప్రమాదం వుందని హెచ్చరించారు.

సామ్రాజ్యవాదులు గతంలో గౌటెమాలా క్యూబా హైతీ, సూయిజ్, కాంగో ప్రాంతాలలో జరిపిన దుశ్చర్యలను ఫెడరెంకో సోదాహరణంగా పేర్కొన్నారు.

దురాక్రమణ అనేదానికి నిర్దిష్టమైన నిర్వచనం లేకపోయినందువల్ల సామ్రాజ్యవాదులు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు.

అమెరికన్ ప్రతినిధి ఆయన వాదాన్ని తిరస్కరిస్తూ, అంతర్జాతీయ న్యాయ [illegible] పట్ల కమ్యూనిస్టులు యావన్మాత్రం గూడా పాటించలేదనీ అందుకనే వారు దురాక్రమణ చర్యలు జరుపుతున్నారని ఆయన అన్నారు.

సోవియట్ యూనియన్ ఇరాక్ పైన, కొరియాపైన దురాక్రమణ జరిపింది చైనా భారతదేశంపై దురాక్రమణ చేసింది టిబెట్‌ను కబళించింది. హనోయ్ (ఉత్తర వియత్నాం) దక్షిణ వియత్నాంపై దురాక్రమణ చేస్తున్నది అని ప్లింప్టన్ యేకరువుపెట్టాడు

చర్చకు సమాధానమిస్తూ ఫెడరెంకో (సోవియట్ యూనియన్) అమెరికాయే వియత్నాంలో దురాక్రమణ జరుపుతున్నదనీ, మంటల బాంబులు వేయడం, విషవాయువు ప్రయోగం వంటి అమానుష చర్యలకు సైతం పాల్పడుతున్నది అని విమర్శించాడు.

ఎల్. ఐ. సి ఆఫీసర్ల సంఘం

భీమవరంశాఖ కార్యవర్గం

పాలకొల్లు, ఏప్రిల్ 6

జీవిత భీమాసంస్థ డెవలప్‌మెంటు ఆఫీసర్ల సంఘం భీమవరంశాఖ సర్వసభ్య సమావేశం ఇక్కడ ఈనెల 4 వ తేదీన శ్రీ యస్ ఆర్. శేషగిరిరావుగారు అధ్యక్షతన జరిగింది ఈ దిగువ వారితో నూతన సంవత్సర కార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షులు శ్రీ యస్ ఆర్. శేషగిరిరావు (భీమవరం) ఉపాధ్యక్షులు శ్రీ టి. యస్. యన్. రాజు (పాలకొల్లు) కార్యదర్శి శ్రీ పి. రామలింగేశ్వరరావు (నర్సాపురం) సహాయ కార్యదర్శి శ్రీ యన్. శ్రీనివాసరావు (పాలకొల్లు) కోశాధికారి శ్రీ కె. కృష్ణమూర్తి (భీమవరం) సభ్యులు శ్రీయుతులు ఏ యస్ మూర్తి, కె కె మోహన్‌రావు గార్లు. (వి. వి.)

ఆంధ్ర యూనివర్సిటీ, పట్టభద్రుల జాబితాలో నమోదుకు గడువు

విజయవాడ ఏప్రిల్ 6

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఎలక్షనుల జాబితా మే 1వ తేదీకల్లా అమ్మకానికి సిద్ధమవుతాయి ఆ జాబితాలోని మరణించిన వారిపేర్లకు సంబంధించిన సమాచారాన్ని తెలుపవలసిందిగా విశ్వవిద్యాలయం వారు కోరుతున్నారు

జాబితాలో పేర్లు చేర్చుకోదలచిన వారి దరఖాస్తులు, ఏపైనా పేర్లు వుండటానికి అర్హులైన జూన్ 1వ తేదీవరకు స్వీకరించబడుతాయి. చేర్పులు, తొలగింపులతో తుదిజాబితా జూలై 15 తేదీకి సిద్ధం చేయబడుతుంది.

'అబ్దుల్లా పర్యటన వల్ల ఈజిప్ట్ వైఖరిలో మార్పులేదు'

నాజర్‌తో చర్చల అనంతరం కైరో పత్రికాగోష్ఠిలో కృష్ణమీనన్ వెల్లడి

కైరో, ఏప్రిల్ 5

అబ్దుల్లా ఐక్యఅరబ్‌రిపబ్లిక్‌లో పర్యటించిన ఫలితంగా కాశ్మీరు విధానంపై ఆ దేశానికున్న వైఖరిలో యేమీ మార్పు రాలేదని యిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ భారత మాజీ రక్షణమంత్రి వి. కె. కృష్ణమీనన్ అన్నారు.

ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్‌తో సంభాషించిన మీదట పత్రికలవారితో యీ విషయాన్ని శ్రీ మీనన్ చెప్పారు.

ఐక్యఅరబ్ రిపబ్లిక్ భారత లౌకిక విధానానికి పూర్తిగా సహకరిస్తున్నదని, రాజకీయ కారణాలకు మతాన్ని ఉపయోగించడానికి వ్యతిరేకంగా వున్నదని శ్రీ మీనన్ అన్నారు.

అబ్దుల్లా తన వ్యక్తిత్వాన్ని నాశనం చేసుకుంటున్నాడు

పార్లమెంటు సభ్యులతో ప్రధాని శాస్త్రి సంభాషణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

విదేశాలలో షేక్ అబ్దుల్లా అవలంబిస్తున్న కార్యకలాపాలూ, చేస్తున్న ప్రకటనలు తన వ్యక్తిత్వాన్నే భంగపరచాయని ప్రత్యేకంగా భారతదేశంలో యీ భంగపాటు ఆయనకు యెక్కువగా కలిగిందని పంజాబు నుండి తనను కలుసుకొనవచ్చిన పార్లమెంటు సభ్యులతో మాట్లాడుతూ ప్రధాని శాస్త్రి అన్నారు.

అబ్దుల్లాపట్ల ఆయన పర్యటిస్తున్న దేశాలవారు అభిమానాన్ని యెక్కువగా చూరగొనలేకపోయారని శ్రీ శాస్త్రి అన్నారు. అల్జీరియాలో అబ్దుల్లా పర్యటననుగురించిసుదహరిస్తూ శ్రీ శాస్త్రి అక్కడి పత్రికలు అబ్దుల్లాను గురించియెక్కువ శ్రద్ధతీసుకొనలేదని అన్నారు.

అబ్దుల్లాకు ప్రభుత్వం ప్యాస్‌పోర్టు ఇవ్వడంపై వచ్చిన విమర్శనలపై మాట్లాడుతూ అలా ప్యాస్‌పోర్టులో నిరాకరించడం ప్రజాప్రభుత్వం పట్ల వ్యతిరేకతను వెలిబుచ్చినట్లవుతుందన్నారు.

భారత స్వాతంత్ర్య యోధులకు గతంలో బ్రిటిష్ ప్రభుత్వం విదేశాలకు వెళ్ళడానికి అనుమతి యిచ్చిందనే విషయాన్ని తెలియజేస్తూ బ్రిటిష్ ప్రభుత్వం పండిత నెహ్రూకు విదేశాలకు పోవడానికి అనుమతిని నిరాకరించలేదని శ్రీ శాస్త్రి అన్నారు.

అబ్దుల్లా విదేశాలలో జరుపుతున్న కార్యకలాపాలు దేశంలో గందరగోళం సృష్టించినవనీ యికనైనా అబ్దుల్లా విషయం ప్రస్తుతానికి ముగింపబడిందని ఆశిస్తున్నానని శ్రీ శాస్త్రి అన్నారు.

భారతదేశ సాంప్రదాయ సిద్ధాంతాల దృష్టిలోవుంచుకొని నాగాభూమివ్యవహారాలను ప్రశాంతయుతంగా పరిష్కరించుకోడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని నాగాభూమి వ్యవహారాలపై మాట్లాడుతూ శ్రీ శాస్త్రి అన్నారు. ఈ పరిష్కార మార్గానికి కొంత వ్యవధి కావలసివచ్చినా అందరికీ ఆమోదయోగ్యంగావుండేలాచూడాలని ఆయన అన్నారు.

పంజాబు రాష్ట్ర కాంగ్రెస్‌లోని నాయకుల ఐక్యతను పటిష్ఠం చేసేందుకు తగిన సదుపాయాలను కలుగచేయాలని ఆ రాష్ట్రంనుండి వచ్చిన 15 మంది సభ్యులు శ్రీ శాస్త్రినికోరారు.

ఈ 15 మంది సభ్యులు శ్రీ శాస్త్రిని తన నివాసంలో కలుసుకొని సంభాషణలు జరిపారు.

అబ్దుల్లా పర్యటనపై లోక్‌సభలో చర్చ

పాస్‌పోర్టు విషయమై విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

"షేక్ అబ్దుల్లా భారతదేశ పౌరుడుకాదని అయన కాశ్మీరీ ముస్లింఅని, అందుచేత అయన చైనా వెళ్ళేందుకుగాను పాకిస్తాన్ పాస్‌పోర్టును ఇవ్వగలదని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో అన్నట్లు పత్రికా వార్తలు తెలుపుతున్నాయని శ్రీ హేమ్‌బారువా విదేశాల్లో షేక్ అబ్దుల్లా కార్యకలాపాలపై తాను సమర్పించిన కాల్‌ఎటెన్షన్ ప్రతిపాదన గురించి మాట్లాడుతూ అన్నారు. (ఈ వార్తను నిన్నటి కొంత ఇచ్చాము – సం.)

"షేక్ అబ్దుల్లాకు భారత ప్రభుత్వం ఇచ్చిన పాస్‌పోర్టు అయన చైనాకుకూడా వెళ్ళేందుకు ఉద్దేశింపబడిందని, వాస్తవానికది పోర్చుగల్ దేశానికితప్ప ప్రపంచంలోని మిగతా దేశాలన్నింటికీ ఆయన వెళ్ళేందుకు అనుమతిస్తున్నదని ప్లెబిసైట్ ఫ్రంటు శ్రీనగర్‌లో ప్రకటించిందనీ, ఈ పత్రికా వార్తల దృష్ట్యా వాస్తవం తెలుసుకోవాలని కోరుతున్నాననీ, షేక్ అబ్దుల్లా ప్రపంచంలోని అన్ని దేశాలకు వెళ్ళేందుకు ప్రభుత్వం పాస్‌పోర్టును మంజూరుచేసిందా, అయన అల్జీరియాలో భారతదేశానికి వ్యతిరేకంగా ప్రచారం చేయటానికి అనుమతించినందుకు అల్జీరియా ప్రభుత్వానికి భారత ప్రభుత్వం నిరసన తెలిపిందా అని శ్రీ హేమ్‌బారువా ప్రశ్నించారు.

శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానం చెప్తూ, "షేక్ అబ్దుల్లా చైనా వెళ్ళేందుకు పాకిస్తాన్ పాస్‌పోర్టును ఇవ్వగలదని పాకిస్తాన్ విదేశాంగమంత్రిచేసిన ప్రకటనను పత్రికలలో చూశామని అన్నారు. అయితే పాకిస్తాన్ ఇచ్చే పాస్‌పోర్టును తీసుకొనేందుకు అంగీకరించటం, అంగీకరించక పోవటం షేక్ అబ్దుల్లామీదే ఆధారపడివుందని అన్నారు. అయన పాకిస్తాన్ పాస్‌పోర్టును తీసుకొన్నట్లయితే దాని ఫలితం ఆయన అనుభవించవలసి వుంటుందని, అటువంటప్పుడు ఏంచేయవలసి వుంటుందో మనకుబాగా తెలుసునని అయనన్నారు. చైనాకు వెళ్ళేందుకు పాస్‌పోర్టును ఇవ్వవలసిందని అబ్దుల్లా ఎన్నడూ ప్రభుత్వాన్ని కోరలేదని, అదిగాక చైనాకు వెళ్ళదలచినట్లు అయన ఎప్పుడూ సూచించనుకూడ లేదని శ్రీ స్వరణ్‌సింగ్ తెలిపారు.

అల్జీరియా విషయం ప్రస్తావించి, అల్జీరియాతో మనదేశానికి సత్‌సంబంధాలుగలవని, అందుచేత అబ్దుల్లా విషయంలో ఆ దేశానికి నిరసన తెలియజేసే ప్రశ్నలేదని అన్నారు. ఈ విషయంలో అల్జీరియన్ ప్రభుత్వం సరియైన దృక్పథాన్నే అవలంబించిందని కూడా అన్నారు. అల్జీరియన్ పత్రికలు అబ్దుల్లా విషయం అంతగా పట్టించుకోలేదని చెప్పారు.

అల్జీరియా అధ్యక్షుడు బెన్‌బెల్లాగాని విదేశాంగమంత్రిగాని అబ్దుల్లాకు ఇంటర్వ్యూ ఇవ్వలేదని తెలిపారు. అయితే ఒక విందు సందర్భంలో బెన్‌బెల్లాను అబ్దుల్లా కలుసుకోవటం జరిగిందని అదైనా కొద్దినిమిషాలు మాత్రమేనని శ్రీ స్వరణ్‌సింగ్ తెలియజేశారు. ఢిల్లీలో అల్జీరియా రాయబారి అబ్దుల్లా ప్రకటనల విషయమై విస్పష్టంగా ఒక ప్రకటన చేశారనీ, అల్జీరియాలో షేక్ అబ్దుల్లా చేసిన ప్రకటనలతో తమ ప్రభుత్వానికి ఎటువంటిసంబంధమూ లేదని ఆయన ప్రకటించారనీ, చెప్పారు. అల్జీరియాతో మనకుగల స్నేహసంబంధాలను శిథిలం చేసేవిధంగా సభ్యులు మాట్లాడరాదని శ్రీ స్వరణ్‌సింగ్ కోరారు.

శ్రీ ఎస్. ఎన్. బెనర్జీ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెపుతూ మార్చి 30 వ తేదీన విదేశాంగ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝా అల్జీరియాలో అబ్దుల్లా కలుసుకొన్నప్పుడు చైనా ప్రధానిని తాను కలుసుకొనబోతున్నట్లు అయన చెప్పలేదని అన్నారు.

షేక్ అబ్దుల్లా చైనాప్రధానినికలుసుకోడానికి ముందుగానే విదేశాంగ కార్యదర్శి అల్జీరియానుంచి తిరిగి వస్తున్నట్టు ప్రభుత్వానికి తెలుసునా? దేశం యావత్తు అయన రిపోర్టు కోసం ఆతురతతో ఎదురుచూస్తూ వుండగా ఆయన వియన్నాలోను, బేరుట్‌లోను ఎందుకు ఆగవలసి వచ్చిందనీ, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హోమీదాజీ ప్రశ్నించారు. చైనా ప్రధాని, అబ్దుల్లాల సమావేశం జరిగిన మరునాడు ఆ సమావేశం జరిగినట్లు అల్జీరియాలోని భారత రాయబార కార్యాలయం తెలుసుకోవటానికి గల కారణం ఏమిటని ఇతర సభ్యులు పరిశీలించటానికి అబ్దుల్లాకు ఇచ్చిన పాస్‌పోర్టును సభకు సమర్పించాలని కోరారు.

శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానం చెబుతూ పత్రికావార్తలపై ఆధారపడి షేక్ అబ్దుల్లాపై చర్య తీసుకోవటం సమంజసం కాదని, ఒక చర్య తీసుకొనేముందు స్పష్టమైన వాస్తవ విషయాలు అవసరమని అన్నారు. విదేశాంగ కార్యదర్శిని అబ్దుల్లా కలుసుకున్నందువల్ల ఆయన భారతదేశం వచ్చేవరకు ఆగటం అవసరమని ప్రభుత్వం భావించిందని అన్నారు.

విదేశాంగ కార్యదర్శి వియన్నాలోను బేరుట్‌లోను ఆగిన విషయాన్ని ప్రస్తావించి అయన అల్జీరియాకు బయలుదేరక ముందుగానే ఒక కార్యక్రమం నిర్ణయించుకోవటం జరిగిందని ఆ కార్యక్రమం ప్రకారం అయన వియన్నాలోను, బేరూట్‌లోను, ఆగటం జరిగిందని తెలిపారు. అదీగాక విమాన సర్వీసు కూడా యూరోప్ మీదుగా వుందని చెప్పారు. అయన ఈ విషయంలో చేసిన ఆలస్యం ఏమీ లేదని అన్నారు.

చైనా ప్రధాని, అబ్దుల్లాల సమావేశంగురించిన వార్తగురించి ప్రస్తావించి, వారి ఉభయుల సమావేశ వార్తను అల్జీరియా పత్రికలు సమావేశం జరిగిన మరునాడుకూడా ప్రచురించటం జరగలేదని, అయితే ఆ సమావేశం గురించి వెంటనే మనం గమనించటం జరిగిందని చెప్పారు.

విదేశాంగ కార్యదర్శి వియన్నా, బేరూట్‌ల మీదుగా తిరిగి వస్తున్నట్టు భారత ప్రభుత్వానికి తెలుసునని అయితే అక్కడ ఆగవద్దని ఆయనకు ప్రభుత్వం ఉత్తర్వులు పంపించడం జరగలేదని చెప్పారు

శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రికి ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి సమాధానం చెపుతూ, షేక్ అబ్దుల్లానుండి తనకొక ఉత్తరం అందిందని, అయితేదానిలో చైనాప్రధానిని ఆయన కలుసుకొన్నట్లు ఉదహరించలేదని తెలియజేశారు.

శ్రీ రామ్‌సేవక్ యాదవ్ అడిగిన ఒక ప్రశ్నకు శ్రీస్వరణ్‌సింగ్ సమాధానం చెపుతూ షేక్ అబ్దుల్లాకు పాస్‌పోర్టును ఇవ్వటం ఉచితం కాదని కాశ్మీర్ ప్రభుత్వంలోని ఏ ఒక్క మంత్రికూడా ప్రభుత్వానికి తెలియ చేయలేదని అన్నారు.

షేక్ అబ్దుల్లాకు విదేశాలలో స్వాగత కార్యక్రమాలు ఏర్పాటు చేయరాదని మన దౌత్య కార్యాలయాలను ప్రభుత్వం ముందుగా హెచ్చరించిందా అని ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు విదేశాంగ మంత్రి సమాధానం చెపుతూ, విదేశాలలో ఆయనకు స్వాగతం ఏర్పాటు చేయటం జరగలేదని తెలిపారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ మాట్లాడుతూ విదేశాలలో షేక్ అబ్దుల్లా కార్యకలాపాలకు సంబంధించి ప్రభుత్వం ఒక ప్రకటన చేయటం జరిగిందని ఆయన కార్యకలాపాలపై అవసరమైన చర్యలను తీసుకొనే విషయంలోను పరిస్థితిని ఎదుర్కొనేందుకూ తనదృక్పథాన్ని ఆ ప్రకటనలో ప్రభుత్వం వివరించిందని, అందుచేత దానిపైచర్చను మరింత పొడిగించరాదని కోరారు ఆ విధంగా చర్చను సాగిస్తూపోతే విదేశాలలో అయన కార్యకలాపాలను ప్రోత్సహించటం మాత్రమే జరుగుతుందని అన్నారు. అబ్దుల్లా పోవాలనుకుంటే చైనాకే గాదు రోదసికికూడా పోనివ్వండని ఆయితే ఆయన కొనసాగించే కార్యకలాపాలపై ప్రభుత్వ దృక్పథంలో ఏమాత్రంకూడా మార్పు జరగబోదని చెప్పారు.

నాజర్‌తో శ్రీ మీనన్ భేటీ

కైరో, ఏప్రిల్ 5

మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ ఐక్య అరబ్‌రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్‌తో చర్చలు జరిపారు.

వారిద్దరు ఏ విషయాలను గురించి చర్చించారో వెల్లడికాలేదు

పాస్‌పోర్టుల రద్దు కక్షవాది చర్యయట

పాకిస్తాన్ విదేశాంగశాఖ వర్ణన

కరాచీ, ఏప్రిల్ 5

ఒక్క పాక్కాతప్ప ఇతర దేశాలకు వెళ్ళకుండా షేక్ అబ్దుల్లాకూ అయన సహచరులకూ ఇచ్చిన పాస్‌పోర్టు అనుమతులను భారత ప్రభుత్వం రద్దు పరచడం 'కక్షవాది చర్య' అని పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయోద్యోగి నేడు వర్ణించారు.

షేక్ అబ్దుల్లా తాను పర్యటించిన దేశాలలో జమ్మూ-కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికారం గురించి విపరీతమైన సానుభూతిని సంపాదించారనీ, అదిచూసి ఓర్వలేక భారత ప్రభుత్వం ఈ విధంగా సంకుచితంగా వ్యవహరించిందనీ అయన అన్నారు

షేక్ అబ్దుల్లా తాను వెళ్ళిన దేశాలలో ఎక్కడా భారతదేశంలో చెప్పవుండని మాటలు పలకలేదనీ, కాశ్మీర్‌పై అయన అభిప్రాయాలేమిటో తెలిసే భారతప్రభుత్వం అయనకు పాస్‌పోర్టుల నిచ్చిందనీ అన్నారు.

కాశ్మీర్ ప్రజల అభిప్రాయాలు బయటి ప్రపంచానికి తెలియకుండా చేసేందుకే పార్లమెంటులో ఆ ఆందోళన ఉద్దేశమని అయన అన్నారు.

ఖాట్మండూలో విద్యార్థుల సమ్మె

తమ నాయకుల అరెస్టుకు నిరసనగా

ఖాట్మండు, ఏప్రిల్ 5

నేపాల్ రాజధానీ నగరంలోని త్రిభువన్ యూనివర్సిటీ విద్యార్థులు నేడు సమ్మె ప్రారంభించారు. పోలీసులు యూనివర్సిటీ చుట్టూ చక్రబంధం వేశారు.

రాజకీయ కార్యకలాపాలలో పాల్గొంటున్నారన్న పేరుపై గతరాత్రి విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.

విద్యార్థి నాయకుల అరెస్టులకు నిరసనగా నేడు యూనివర్సిటీ విద్యార్థులు సమ్మె ప్రారంభించారు.

వియత్నాం రంగం:

ఆకాశ యుద్ధానికి అమెరికా సన్నద్ధం?

సైగాన్, ఏప్రిల్ 5

వియత్నామ్‌లో ఇక ఆకాశ యుద్ధం ప్రారంభంకావచ్చునని తాము భావిస్తున్నట్టు ఇక్కడి అమెరికన్ సైనికాధికారులు అంటున్నారు

నిన్న అమెరికా యుద్ధ విమానాలు రెండింటిని మిగ్ విమానాలు నేలకూల్చడాన్నిబట్టి ఈ పరిణామం సంభవించవచ్చునని తాము భావిస్తున్నట్లు వారు వివరించారు.

ఇంతకాలం భూమిపైనుండి విమాన విధ్వంసక శతఘ్నులతోమాత్రమే ఉత్తర వియత్నామ్ అమెరికా విమానదాడులను ఎదుర్కొంటున్నది. నిన్నటి నుంచి మిగ్ విమానాలు రంగంలోకి వచ్చాయి.

అమెరికా యుద్ధవిమానాల పదహారు నేడు ఉత్తర వియత్నామ్‌పై దాడి జరిపి బాంబులతో రైలు మార్గాలను, రోడ్లను విధ్వంసించాయని తమ విమానం ఒకటి నేలకూలిపోయిందని అమెరికన్ వర్గాలవారు ప్రకటించారు. ఈ వేళ మిగ్‌విమానాల ప్రతిఘటనను తాము ఎదుర్కొనలేదని వారు అన్నారు.

ఉత్తర వియత్నామ్ రాజధాని హానోయికి దక్షిణంగా 120 మైళ్ళదూరంలోని ప్రాంత పై తమ విమానాలు నేడు అగ్నివర్షం కురిపించినట్టు వారు తెలుపుతున్నారు

అమెరికా యుద్ధ విమానాలు ఇక ఉత్తర వియత్నామ్‌లోని విమాన స్థావరాలపై దాడులు చేయడానికి పాల్పడవచ్చునని, ఆ విధంగా యుద్ధాన్ని విస్తరింప చేయాలని అమెరికా సామ్రాజ్యవాదులు చూస్తున్నారని తెలుస్తున్నది.

రెండు అమెరికా యుద్ధ విమానాలను మిగ్ విమానాలు కూల్చిన దృష్ట్యా అమెరికా తీసుకోనున్న ప్రతీకార చర్యలు ఏమిటని విలేకరులు వాషింగ్టన్‌లో అధ్యక్షుడు జాన్సన్ సలహాదారు మెక్ జార్జి బండీని ప్రశ్నించగా, అవసరమైన చర్యలను తీసుకుంటామని సమాధానం చెప్పి వూరుకున్నారు.

ఉత్తర-దక్షిణ వియత్నాంల సరిహద్దుకు కొద్దిగా ఉత్తరంగా వున్న వన్‌బిన్‌రాడార్ స్టేషన్‌మీద అమెరికా విమాన దళాలు, నౌకా విమానాలు నేడు దాడి చేశాయి. కోరల్‌సీ విమానవాహక నౌకనుండి 80 విమానాలు ఈ దాడిలో పాల్గొన్నాయి.

వాషింగ్టన్‌లో ఉన్నతాధికారులతో సంప్రదింపులు పూర్తిచేసుకొని తిరిగివచ్చిన అమెరికా రాయబారి మాక్స్వెల్ టైలర్ నేడు మాట్లాడుతూ ఉత్తర వియత్నాం శాంతి సంప్రదింపులకు సంసిద్ధం కావడం లేదన్నారు శాంతిని గురించి ఆలోచించడానికంకా సమయం రాలేదన్నారు.

నిన్న అమెరికన్ విమానాలను మిగ్ విమానాలు ప్రతిఘటించిన కారణంగా ఎక్కువ సంఖ్యలో ఫైటర్ విమానాలను పంపవలసి వుంటుందనుకోవడం లేదని అయన అన్నారు. ఆ ఘటనమీద తనకింకా వివరాలు అందలేదంటూ వ్యాఖ్యానించ నిరాకరించారు.

గెరిల్లా పోరాటం

దక్షిణ వియత్నాంలోని బిన్‌దిన్ రాష్ట్రంలో దక్షిణ వియత్నాం సేనలు వియత్‌కాంగ్ గెరిల్లాల మధ్య పోరాటం జరిగిందని వార్త. వియత్‌కాంగ్ గెరిల్లా సేన మూడు కంపెనీల వరకూ వున్నదని కొంతసేపు పోరు జరిగాక వారు రంగం విడిచిపోయారని దక్షిణ వియత్నాం అధికారులు ప్రకటిస్తున్నారు.

తటస్థ రాజ్యాల విజ్ఞప్తికి దక్షిణవియత్నాం నిరాకరణ

గతవారం 17 తటస్థ రాజ్యాలు చేసిన విజ్ఞప్తిని దక్షిణ వియత్నాం నిరాకరిస్తూ బేషరతుగా సంధి సంభాషణలకు అవకాశం లేదంది

ఆ విధంగా రాజీ సంభాషణలకు దిగడం వియత్‌కాంగ్‌కు లొంగిపోవడమేనని, కమ్యూనిస్టులు తమ సాయుధ దళాలనూ రాజకీయ కార్యకర్తలనూ దక్షిణ వియత్నాంనుండి తీసివేసినప్పుడే రాయబారాలు సఫలం కావడానికి అవకాశం వుంటుందని ఆ అధికారి అన్నారు.

తూర్పుగోదావరి జిల్లా వనలపూడి పంచాయతిచే 100 కి 100 శాతం పన్నులు వసూలైనాయి. యావత్తు బకాయిలు బాకీదారులనుండి 1965 మార్చి 30 తేదీకి వసూలు చేయబడినవి.

కేరళలో అధికార రేషనింగు అమలుకై డిమాండు

గవర్నరుకు శ్రీ అచ్యుత మీనన్ మెమొరాండం

తిరువనంతపురం, ఏప్రిల్ 5

కేరళలో అధికార రేషనింగును అమలు చేయటంద్వారా ఆహార ధాన్యాలను ప్రజలకు సప్లయి చేయాలని కేరళ రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ సి. అచ్యుతమీనన్ కేరళ నూతన గవర్నరు శ్రీ ఏ. పి. జైన్‌కు నిన్న సమర్పించిన ఒక మెమొరాండంలో సూచించారు.

ప్రస్తుతం కేరళలో అమలులోవున్న అనధికార రేషనింగుతో ఏ ఒక్కరూ సంతృప్తి చెందడంలేదనీ దీని ప్రకారం ఒక రోజుకి ఒక వ్యక్తికి 160 గ్రాములబియ్యం 160 గ్రాముల గోధుమలు సప్లయిచేస్తున్నారని తెలిపారు.

బియ్యంరేషన్‌ని ఇంకా ఎక్కువగా ఇవ్వాలని శ్రీ మీనన్ తన మెమొరాండంలో కోరారు.

రాష్ట్ర ప్రణాళికను రూపొందించేందుకు, దానిని అమలు పరిచేందుకు సాంకేతిక నిపుణులతో ఒక శాశ్వత ప్లానింగ్ బోర్డును ఏర్పాటుచేయాలని సూచించారు. కేరళ రాష్ట్రానికి సంబంధించిన నాల్గవ పంచవర్ష ప్రణాళికను చర్చించేందుకు అన్ని రాజకీయపార్టీలు, ట్రేడ్ యూనియన్‌లు, తదితర ప్రజాసంఘాల ప్రతినిధులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు

రష్యానాయకులకు అయూబ్ ఆహ్వానం

మాస్కో, ఏప్రిల్ 5

పాకిస్తాన్‌ను సందర్శించవలసిందిగా ఐదుగురు సోవియట్ అగ్రనాయకులను పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఆహ్వానించారు.

అయూబ్‌ఖాన్ ఆహ్వానించిన సోవియట్ నాయకులు అయిదుగురు వీరు: మికోయాన్, కొసిగిన్, బ్రెజ్నెవ్ పొడ్గోర్నీ గ్రోమికో.

ఢిల్లీలో అమెరికా వ్యతిరేక ప్రదర్శన

యూనివర్సిటీ విద్యార్థులచే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

వియత్నాంలో విషవాయు ప్రయోగానికి పాల్పడుతున్న అమెరికాను ఖండిస్తూ నేడిక్కడ ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థులు అమెరికన్ రాయబార కార్యాలయం ఎదుట అసమ్మతి ప్రదర్శన జరిపారు

"యుద్ధాన్ని ఎగుమతి చేయకండి" "వియత్నామ్‌నుంచి అమెరికా బలాలు నిష్క్రమించాలి" 'విషవాయు ప్రయోగం విరమించండి' "17 రాజ్యాల విజ్ఞప్తిని పాటించండి' అనే నినాదాలు గల ప్లేకార్డులను వారు చేతబూని నిలబడ్డారు.

అమెరికా రాయబారి తరపున దౌత్యప్రతినిధి బెర్జీవచ్చి ప్రదర్శకులు యిచ్చిన మెమోరాండాన్ని స్వీకరించారు

వియత్నామ్‌కు రష్యా రాకెట్లు

మాస్కో, ఏప్రిల్ 5

ఉత్తరవియత్నామ్‌కు సోవియట్ చేసే సహాయంలో ప్రధానభాగంగా నేలనుండి ఆకాశానికి ప్రయోగించే చిన్న చిన్న రాకెట్లను వందలసంఖ్యలో పంపుతూందని తెలుస్తూంది వానిలో కొన్ని అప్పుడే వియత్నామును చేరి చేరినాయనీ మిగిలినవి దారిలో వున్నాయనీ తెలుస్తూంది.

సోవియట్ అసమ్మతికి అమెరికా నిరాకరణ

సోవియట్ నౌకలను ఆటంకపరచడం అబద్ధమట

మాస్కో, ఏప్రిల్ 5

ఇండొ చైనా ప్రాంత సముద్ర జలాలలో గాని, సముద్రాంతరాలలో గాని ఎక్కడా సోవియట్ నౌకలను అమెరికా నావలు ఆటంక పరచలేదంటూ నేడు అమెరికా సోవియట్ అసమ్మతిని [illegible] నిరాకరిస్తూ ప్రకటించింది.

ఫిబ్రవరి 28 న సోవియట్ అసమ్మతి పత్రంలో వ్రాసిన విషయాలు "కొన్ని అబద్ధం. కొన్ని అతిశయోక్తులు" అని ఆ ప్రకటనలో అమెరికా తెలిపింది.

ఉత్తర వియత్నాంపై అమెరికా మంటల బాంబులు

నాలుగు శత్రువిమానాల కూల్చివేత

హనోయ్, ఏప్రిల్ 5

ఉత్తర వియత్నాంలోని అనేక గ్రామాలపై నేడు దాడిచేసిన అమెరికన్ యుద్ధవిమానాలు భాస్వరం బాంబులనూ, మంటల బాంబులను వేసినవని ఉత్తర వియత్నాం వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ వేళ దాడిజరిపిన శత్రు విమానాలలో నాలుగింటిని తాము నేలకూల్చామని ఆ వార్తా సంస్థ వివరించింది.

పరిశీలన దళాలకు అనుమతికై విజ్ఞప్తి

అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ కోరిక

లండన్, ఏప్రిల్ 5

ఉత్తర వియత్నామ్‌లో తమ పరిశీలక దళాలు తిరిగి తమ పరిశీలన కార్యక్రమాన్ని సాగించేటందుకు అవకాశం కలిగించవలసిందిగా అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ సోవియట్ యూనియనునూ, బ్రిటనునూ కోరింది.

ఉత్తర వియత్నాం కోరికమీద ఫిబ్రవరి 22 వ పరిశీలకదళాలు అన్నిటిని కూడ హనోయికి పునసంహరించుకొన్నామని కమిషన్ రిపోర్టులో తెలియపరిచింది.

అమెరికా విమానాలు ఉత్తర వియత్నామ్ మీద జరుపుతున్న దాడులదృష్ట్యా ఆ దళాలకు రక్షణ నివ్వలేమని ఉత్తర వియత్నామ్ ప్రభుత్వం ఆ విధంగా కోరింది

ఇండియా, పోలెండ్, కెనడాలు కమిషన్ సభ్యులు, ఇండియా అధ్యక్షురాలు, 1954 లో జెనీవాలో సోవియట్, బ్రిటన్‌ల అధ్యక్షతన జరిగిన ఇండోచైనా మహాసభ ఈకమిషనును నియమించింది

అల్జీర్స్‌లో జరుగనున్న ఆసియా-ఆఫ్రికా ద్వితీయ మహాసభలో పాల్గొనేందుకు తమ దేశానికి గల హక్కును బలపరుస్తామని టాంజీర్స్ ప్రభుత్వం వాగ్దానం చేసినట్లు మలేషియా ఉపప్రధాని అబ్దుల్ రజాక్ అన్నారు.

సోవియట్ సూచనకు బ్రిటన్ నిరాకరణ

లండన్, ఏప్రిల్ 5

ఉత్తర వియత్నామ్ మీద అమెరికా దాడులు నిలుపవలెనని బ్రిటన్, సోవియట్‌లు రెండూ కలిసి కోరవలెనన్న సోవియట్ సూచనను బ్రిటన్ తిరిగి నిరాకరించిందని అధికారులు నేడిక్కడ చెప్పారు.

దక్షిణ వియత్నాంనుంచి అమెరికా తన సైన్యాలను వెంటనే ఉపసంహరించుకోవాలన్న సోవియట్ కోరికను కూడా నిరాకరించింది.

ఐదు రోజుల క్రితం మాస్కోలోని బ్రిటిష్ రాయబారి సర్ హంఫ్రీ ట్రెవెల్యాన్ సోవియట్ విదేశాంగ కార్యాలయానికి వెళ్ళి ఈ సమాధానాన్ని వారికి అందించారని చెప్పబడింది.

గత మాసం సోవియట్ యూనియన్ బ్రిటన్‌ను రెండుమార్లు కోరింది.

టంగుటూరు హైస్కూలు వార్షికోత్సవం

టంగుటూరు ఏప్రిల్ 3

గుంటూరుజిల్లా టంగుటూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవము ఏప్రిల్ 1 న జరిగింది. ఉదయం శ్రీ పోతుల వెంకట నరసయ్యగారు పతాకారోహణము చేశారు. సాయంకాలము 6 గంటలకు శ్రీ పత్తిపాటి వెంకటసుబ్బయ్యగారు వైజ్ఞానిక శాస్త్రవస్తు ప్రదర్శనము ప్రారంభించారు.

ప్రభుత్వ వ్యాపారసంస్థ ఇప్పుడే బియ్యం సేకరించదట

ధాన్యం నాణ్యం, నిల్వజేయుటం, రవాణాలకు గాను జిల్లా స్థాయిల్లో అధికార్ల నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 5

ప్రభుత్వ ఆహారధాన్యాల వ్యాపారసంస్థ, మొదట అనుకొన్నట్టు ఆంధ్ర ప్రదేశ్‌లో వెంటనే బియ్యం సేకరించదని ఆ సంస్థ ప్రాంతీయ అధికారి శ్రీ కె. వి. నటరాజన్ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ధాన్యసేకరణానంతర విధులను మాత్రమే ఆహార వ్యాపారసంస్థ నిర్వహించ యత్నిస్తుందట, ధాన్యసేకరణను ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నది.

సహకార సంఘాలవంటి వివిధ సంస్థల ద్వారా రాష్ట్రప్రభుత్వం యిప్పుడు మూడు లక్షల టన్నుల బియ్యం సేకరించిందని యీ అధికారి చెప్పారు. ఈ సేకరణ తమ సంస్థ తరపుననే జరిగిం దన్నారాయన.

ధాన్యసేకరణానంతర విధుల నిర్వహణకై రాష్ట్రంలో ఎనిమిది ముఖ్య కేంద్రాలలో జిల్లా అధికారులను నియమిస్తారు ఈ కేంద్రాలివి: హైదరాబాద్, గుంతకల్, నెల్లూరు, తెనాలి, విజయవాడ, తాడేపల్లిగూడెం కాకినాడ వరంగల్. క్రమేణా శ్రీకాకుళం, నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లలో మరో ముగ్గురు అధికారులను నియమిస్తారని ఆయన తెలియజేశారు. ధాన్యం నాణ్యాన్ని కాపాడుట నిల్వచేయుట రవాణా మొదలయిన విధులను ఈ అధికారులు నెరవేరుస్తారు. ధాన్యం తనిఖీకై ఇప్పటికప్పుడే చాలమంది ఇన్‌స్పెక్టర్లను ఈ సంస్థ నియమించిందట.

ఆంధ్ర ప్రదేశ్ లో కేంద్ర గిడ్డంగుల నిల్వ పరిమితి 1.85 లక్షల టన్నులని ఆ అధికారి తెలిపారు.

రాష్ట్రంలో మరొక 18 గిడ్డంగులను నిర్మిస్తామన్నారు. వీటివల్ల మరొక మూడు లక్షల టన్నుల ధాన్యం నిల్వకు వీలవుతుందట.

రాష్ట్రంలో గోధుమపదార్థాలపంపిణీనికూడా ఈ సంస్థ చేపట్టిందని ఆయన తెలిపారు.

సింహళ పార్లమెంటుకు ఇద్దరు భారత జాతీయుల నామినేషన్

కొలంబో, ఏప్రిల్ 5

సింహళంలో భారత జాతీయులైన తోట కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సింహళ కార్మిక కాంగ్రెసు ప్రతినిధులను ఇద్దరిని గవర్నరు జనరల్ నేడు ప్రజాప్రతినిధుల సభకు నామినేట్ చేశారు

సింహళ పార్లమెంటుకు నామినేట్ చేయబడిన భారత జాతీయు లిద్దరు వీరు: శ్రీ ఎస్. తొండమాన్ శ్రీ ఎ. అన్నామలై.

వీ రిద్దరూ కాక మరొక నలుగురినికూడా గవర్నర్ జనరల్ నేడు సింహళపార్లమెంటుకు నామినేట్ చేశారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో [illegible]

భోపాల్, ఏప్రిల్ 5

శాసనసభ అంచనాల కమిటీ ఎన్నికలలో కాంగ్రెసుపార్టీలోని మంత్రివర్గ ముఠా ఇచ్చిన ఆదేశాన్ని మంత్రివర్గ వ్యతిరేక ముఠా ఉల్లంఘించడంతో మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌పార్టీలోని విభేదాలు తీవ్రస్థాయి నందుకొన్నాయి.

మంత్రివర్గ వ్యతిరేక ముఠా తమ సొంత అభ్యర్థిని నిలబెట్టి అతన్ని గెల్పించారు. ప్రభుత్వ పార్టీ అధికారయుతంగా నిలబెట్టిన అభ్యర్థి శ్రీ రోషన్‌లాల్ ఓడిపోయారు. అతనికి ఓటు చేయడానికి కేటాయించబడిన 18 మంది కాంగ్రెసు శాసన సభ్యులలో ఇద్దరు మాత్రమే ఆయనకు ఓటు చేశారు

శాసనసభకు సంబంధించిన వివిధ కమిటీలలో తమకు ప్రాతినిధ్యం లేకుండా చేయడం మంత్రివర్గముఠా కొనసాగిస్తే అంచనాల కమిటీకి తాము తప్పక పోటీ చేస్తామని వ్యతిరేక ముఠాకు చెందిన 20 మంది ముఖ్యమంత్రికి అచ్చితంగా చెప్పారు. ఈ విషయం వారు ఎ. ఐ. సి. సి కి కూడ తెలియజేశారు.

ఈ ముఠా తరపున నిలబడి గెల్చిన శ్రీ శివలాల్ ఓజాను మాత్రమే కాంగ్రెసునుండి ఆరు సంవత్సరాలపాటు బహిష్కరించాలని కాంగ్రెస్ చీఫ్‌విప్ సిఫార్సు చేశారు.

గుంటూరు జిల్లా గ్రంథాలయ మహాసభ తెనాలిలో

గుంటూరు, ఏప్రిల్ 4

గుంటూరు జిల్లా గ్రంథాలయ సంఘం హైలాండ్‌క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ కృత్తివెంటి కుటుంబరావు అధ్యక్షతన సమావేశమై స్త్రీలలో గ్రంథ పఠనాసక్తిని పెంపొందించుటకై గుంటూరు పట్టణములో మహిళా శాఖను ప్రత్యేకముగా ఏర్పాటు చేయమని జిల్లాలోకల్ లైబ్రరీ అథారిటీవారిని కోరుచూ తీర్మానించారు. జిల్లా గ్రంథాలయ మహాసభ తెనాలిలో జరిపించుటకు శ్రీ గరికపాటి రామారావుగారి ఆహ్వానమును అంగీకరించుచూ, మహాసభతోపాటు గ్రంథాలయ శిక్షణ తరగతులు కూడ నడిపించవలెనని సూచించడమైనది

వరదదెబ్బతిన్న ఆంధ్ర ప్రాంతాలకు సహాయనిరాకరణ

నిబంధనలు అనుమతించవన్న సాకుతో కేంద్ర ప్రభుత్వం ఒడిగట్టిన దారుణం

హైదరాబాద్, ఏప్రిల్ 5

రహదారులు నీటిపారుదల సౌకర్యాలు మొదలయినవి రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాలకు చెందినవన్న సాకుచూపి, గత సంవత్సరం వరదల మూలంగా వీటికి కలిగిన నష్టాలకు తగు సహాయం చేయటానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరించింది. వాటి మరమ్మత్తుల భారం రాష్ట్ర ప్రభుత్వానిదేనని తాను తప్పించుకొంది.

కేంద్ర ప్రభుత్వం అవలంబించిన ఈ వైఖరి రాష్ట్ర మంత్రివర్గానికి, అధికారులకు చాల ఖేదం కలిగించింది

క్రిందటి సంవత్సరం సంభవించిన వరదల మూలంగా ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని కోట్ల వరకూ నష్టం జరిగింది ఇది 15 కోట్లరూపాయలుండవచ్చునని అంచనా వేయబడింది కూడ.

అప్పట్లో సహాయానికి, తాత్కాలికంగా పునరావాసానికి మొదలగు దానికి మొత్తం 4½ కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసింది.

ఇందువల్ల ఈ పరిస్థితులలో తనకు కొంత ఆర్థికసాయం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది

తాను ఖర్చు చేసిన మేరకు. అంటే సుమారు 4½ కోట్ల రూపాయలను సాయం చేయాలని కోరింది.

రోడ్లు, నీటి పారుదల మొదలయినవి రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన అంశాలు గనుక ఇలాంటివాటికి కేంద్రం సహాయాన్ని కోరే హక్కు రాష్ట్రానికిలేదని కేంద్రం వాదించింది.

వరద బాధితుల సహాయ కార్యక్రమాలకు ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం కేటాయించే రు 75 లక్షల మొత్తాన్ని ఇటువంటి కార్యకలాపాలకు రాష్ట్ర ప్రభుత్వం వాడుతుందని రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డిగారు నేటి మధ్యాహ్నం పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వంవద్దఇటువంటి డబ్బు ప్రస్తుతము 120 లక్షల రూపాయలున్నదని ఆయన చెప్పారు.

కేంద్రంకూడా ఇటువంటి డబ్బును ఈ పనులకు వాడుకోవచ్చునని తెలియజేసిందని మంత్రి తెలియజేశారు కాని విడిగా సహాయం చేయటానికి - అంటే రాష్ట్ర ప్రభుత్వ ఆస్తుల మరమ్మతులకు - మాత్రం నిబంధనలను మతించవని కేంద్రం వాదించింది.

ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రకృతి వైపరీత్యం వల్ల సంభవించిన భారీ నష్టాలకు కేంద్రం నుండి గొప్ప సాయం రాగలదని ఆశిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాధికారులకు ఈ వాదనలు నిరుత్సాహం కలుగ జేశాయి. ఇది రాష్ట్ర ప్రభుత్వంపై విద్యుదాఘాతం అయింది.

అయినప్పటికీ ఈ విషయంలో యింకా ఉత్తర ప్రత్యుత్తరాలను నడుపుతూనే వున్నామని రెవిన్యూమంత్రి తెలియజేశారు.

మాస్కోలో ఆయూబ్

(1 వ పేజీ తరువాయి)

సమాధానమిస్తూ మికోయాన్ మాట్లాడుతూ సోవియట్ యూనియన్‌ను గురించి తెలిపిన సదభిప్రాయానికి ఆయనను అభినందించారు. సోవియట్ మధ్య ఆసియా రిపబ్లిక్కులకూ పాకిస్తాన్‌కూ సోవియట్ యూనియనుకూ పాకిస్తానుకూ పరస్పర సంబంధాలు వృద్ధిపొందాలని సోవియట్ యూనియన్ కోరుతున్న దన్నారు. అయూబ్ ఖాన్ సోవియట్ నాయకులతో జరిపిన సంభాషణల ఫలితంగా రెండు దేశాలమధ్య పరస్పర సద్భావం తప్పక వృద్ధిపొందగలదని భావిస్తున్నా మన్నారు.

అయన ఇంకా ఇల్లా అన్నారు:

"వియత్నామ్‌లో అమెరికా సాగిస్తున్న యుద్ధాన్ని నిలపాలి. ఇండోచైనా ప్రాంత దేశాల అంతరంగిక వ్యవహారాలలో విదేశీయుల జోక్యం అంతరించాలి.

సామ్రాజ్యవాదుల ఈ దురాక్రమణ చర్యలు ఈ భూగోళంలో శాంతికి మహా ప్రమాదం తెచ్చిపెడతాయి. ఇండోచైనాలో జరుగుతున్న ఘటనలను శాంతి కాముక ప్రజలు ఎంతో ఆతురతతో గమనిస్తున్నారు.

"శాంతికోసం పోరాటాలు సాగిస్తున్న ప్రజల సమైక్యతను ఛేదించగల దేదీ లేదు. ఆ భూభాగంలో నూతన యుద్ధాలకు కారణభూతములయిన దుష్టశక్తులను సంయుక్త ప్రయత్నాలతో అణచివేయగలము.

"సోవియటు ప్రజలు ఎంతో పట్టుదలతో శాంతికోసం పోరాడుతున్నారు.

ఆఫ్రో ఆసియాల ప్రజలతోసహా ప్రజలందరితోకలసి వలస విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు."

అంతక్రితం అయూబ్‌ఖాన్ ఉపన్యసించినప్పుడు ప్రపంచంలో ఏమూలనా ఏరూపంలోనూ వలస విధానముగాని సామ్రాజ్యవాదంగాని కొనసాగడాన్ని పాకిస్తాన్ సహించదంటూ ఇలా అన్నారు:

"విభిన్న సాంఘిక ఆర్థిక వ్యవస్థలు గల దేశాలు శాంతితో సహజీవన చేయడానికి గల అభ్యంతరమేమిటో నాకు తెలియదు ఒకరొకరి అంతరంగిక వ్యవహారాలలో కలిగించుకోకుండా పరస్పరం సహకరించుకొనేటందుకు ఆటంకంలేదు

"అతి సాధారణమైన ఈ చిన్న చిన్నజీవిత సత్యాలే అన్ని దేశాలూ శాంతియుతంగా సహజీవనం చేయాలన్న సూత్రానికి ఉద్దీపన కలిగించాయి.

"ఈ దృక్పథాన్ని మేము బలపరుస్తున్నాం. ఈ విధానాన్ని అనుసరించడంలో మార్గం చూపిన ఈ మహా దేశానికి నా అభివాదనలు

ఈ విందు లెనిన్ హిల్సు మీద వున్న ప్రభుత్వ భవనంలో జరిగింది. సోవియట్ అధ్యక్షుడు పాకిస్తాన్ రావాలని కోరుతున్నట్లు విందు సమయంలో అయూబ్ అన్నారు.

నేటి మధ్యాహ్నం క్రెమ్లిన్‌లో ఉభయ దేశాల అధ్యక్షులూ స్నేహ-సౌహార్దాలతో చర్చించుకొన్నారని పాకిస్తాన్ కార్యాలయోద్యోగులు ప్రకటించారు.

అటు తర్వాత రాత్రి రైలులో అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ లెనిన్‌గ్రాడ్‌కు వెళ్ళారు. అయన అక్కడ రేపటిరోజు వుంటారు. బుధవారం నాడు మాస్కో తిరిగి వచ్చేక మరల సోవియట్ నాయకులతో చర్చలు జరుపుతారు.

రైల్వే స్టేషనువద్ద అయనకూ, సిబ్బందికీ గట్టి బందోబస్తు ఇవ్వబడింది. పోలీసులూ, మఫ్టీరక్షక భటులూ చాలా జాగ్రత్తగా కాచుకొని వున్నారు. పశ్చిమ దేశాల వార్తా పత్రికలవారి నెవ్వరినీ దరిదాపులకు చేరనివ్వలేదు.

తొలివార్తలు

మాస్కో, ఏప్రిల్ 5

దక్షిణ వియత్నామ్ నుంచి అమెరికా బలాలు నిష్క్రమించాలని పాకిస్తాన్ కూడా కోరుతున్నట్టు అయూబ్‌ఖాన్ అంతరంగికంగా సోవియట్ నాయకులకు వివరించినట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సోవియట్ నాయకులతో జరుపుతున్న చర్చలలో ఉభయ దేశాల మధ్య ఏకాభిప్రాయం గల అంశాలను మాత్రమే వక్కాణిస్తున్నట్టు తెలుస్తున్నది.

సామ్రాజ్యవాదుల వలసవిధానం పూర్తిగా నిర్మూలింపబడాలని, దక్షిణ వియత్నామ్‌నుంచి అమెరికా వైదొలగాలని పాకిస్తాన్ కూడా అభిప్రాయ పడుతున్నదని అయూబ్‌ఖాన్ సోవియట్ నాయకులకు చెప్పినట్టు ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు తెలుపుతున్నారు.

వియత్నామ్‌నుంచి అమెరికా నిష్క్రమించాలని పాకిస్తాన్ నాయకులు ఇంతవరకు బహిరంగంగా చెప్పకపోయినా అంతరంగికంగా మాత్రం ఆ మాట చెప్తున్నారట

సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణను పాకిస్తాన్ కోరుతున్నదని, బాండుంగ్ మహాసభ ఆమోదించిన దశ సూత్రావళిని శాంతియుత సహజీవనాన్ని పాకిస్తాన్ బలపరుస్తున్నదని, అయూబ్‌ఖాన్ సోవియట్ నాయకులకు తెలిపారట

"ప్రాగ్దిశ మహానాయకుడు ఒకరు అన్నట్టుగా "వంద పుష్పాలను వికసించనివ్వండి" వంద ఆలోచనా ధోరణులను పోటీపడనివ్వండి అని అయూబ్‌ఖాన్ సోవియట్ నాయకులతో అన్నారట.

దీనినిబట్టి అయూబ్‌ఖాన్ యింకా పదేళ్ళు వెనకబడి వున్నట్టు అనుకోవలసి వస్తున్నదని మాస్కో రాజకీయ పరిశీలకులు భావిస్తున్నట్లు పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నారు.

చైనాలో "వంద పుష్పాలు వికసించడం" మానేసి చాలాకాలమైంది. అని ఆ విలేకరి వ్యాఖ్యానిస్తున్నాడు.

అయూబ్‌ఖాన్ మావో పేరు ఎత్తకుండా ప్రాగ్దిశకు చెందిన మహానాయకుడు అన్నట్టుగా ఆ మాట చెప్పారట.'

ఈ చర్చల సందర్భంలో అయూబ్‌ఖాన్ అన్యాయ దేశంగా భారత దేశాన్ని విమర్శిస్తూ మాట్లాడినట్టుగాకూడా తెలుస్తున్నది.

సామ్రాజ్య వాదాన్ని, వలస విధానాన్ని విమర్శించిన సందర్భంలో, "గోధుమ వర్ణపు సామ్రాజ్య వాదాన్ని"కూడా విమర్శించారట. అయన కాశ్మీరుసమస్యనుకూడా యథాలాపంగా ప్రస్తావించారట.

పాకిస్తాన్ నాయకుడు భారత దేశంపై సూటిపోటిగా చేసిన ఈవిమర్శలకు సోవియట్ నాయకులు ఏమన్నారో అధికారరీత్యా తెలియ రాలేదు. అయితే వారు 'ఊ'కొట్టి వూరుకొన్నట్లు తెలుస్తున్నది.

సోవియట్ నాయకులు భారతదేశం పేరు ఎత్తకుండానే, సోవియట్ యూనియన్ ఇరుగు పొరుగునగల దేశాలన్నీ పరస్పరం సహకరించుకోవాలని, పరస్పర అవగాహనను పెంపొందించుకోవలసిన అవసరం వుందని వక్కాణించినట్లు తెలుస్తున్నది

అయూబ్‌ఖాన్ గౌరవార్థం క్రెమ్లిన్‌లో ఏర్పాటుచేసిన విందు సందర్భంలో సోవియట్ ప్రధాని కొసిగిన్ ప్రసంగిస్తూ ఈ అంశాన్ని వక్కాణించారు.

'ఇరుగు పొరుగు దేశాలమధ్య కృతకమైన సంఘర్షణలు రెచ్చగొట్టి శతృత్వం పురిగొల్పడం కోసం సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తారు. ఆ విధంగా వారు సామ్రాజ్యవాదాన్ని వలస విధానాన్ని ప్రతిఘటిస్తున్న శక్తులమధ్య చీలిక పెట్టి, వారి పోరాటాన్ని దుర్బలపర్చాలని చూస్తున్నారు ఇరుగు పొరుగు దేశాలన్నీ ఒక్కటి కావాలని, ఒక్కటై శాంతికోసం పోరాడాలని, వివిధ దేశాల మధ్య సహకారం పెంపొందించాలని మేము కోరుతున్నాము." అని కొసిగిన్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

సోవియట్ యూనియన్ సాధించిన అభివృద్ధిని అయూబ్‌ఖాన్ విపరీతంగా మెచ్చుకొన్నట్టు తెలుస్తున్నది సోవియట్ నాయకులు సున్నితమైన సమస్యలను చర్చించడంలోవాస్తవిక దృష్టిని ప్రదర్శిస్తున్నారనికూడా అయూబ్‌ఖాన్ ప్రస్తుతించారట సోవియట్ నాయకులతో జరిపిన చర్చలు తనకు పూర్తి సంతృప్తిని కలిగించినట్టు అయూబ్‌ఖాన్ ప్రకటించారట.

రేడియో

గురువారం, ఏప్రిల్ 8
శక 1887 ★ చైత్ర 18

విజయవాడ

375.1 మీ (340 కిలోసై.)

ఉదయం : 6-30 శుభోదయం - ప్రసార విశేషాలు; 6-40 అం. వా: 6-45 భక్తిరంజని వెంకట ద్రిస్వామి కీర్తనలు; 6-55 సూక్తిముక్తావళి 7-00 తె. వా: 7-15 చతురంగం, 7-30 నాదస్వరం; 8-00 అం. వార్తలు; 8-15 ప్రాంజలి; 8-30 శ్రీరంగం గోపాలరత్నం; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 హై. వలె; 1-00 నాదస్వరం 1-30 గానసుధ; 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం; 6-20 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తె. వా: 7-15 గ్రామస్థులకు 7-30 ఫిల్మ్ సంగీతం; 7-45 మ. రిలే. 8-30 ఢి. రిలే, 8-45 లలిత సంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున; 9-25 విరామ సంగీతము; 9-30 అఖిలభారత రూపక కార్యక్రమము; 10-00 సంగీతరూపకములనుండి పాటలు; 10-15 రాజ్యలక్ష్మి కృతులు; 10-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం : 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరాలు; 6-40 అం. వా: 6-45 భక్తిరంజని- ఢి. రిలే; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా: 7-15 సంకీర్తనం - భక్తిపాటలు; 7-30 వేణువు; 7-45 సంగీతశిక్ష; 8-00 అం. వా: 8-15 వి. వలె; 8-30 వి. వలె; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం : 12-30 కార్మికులకు 1-00 స్త్రీలకు (ఉర్దూ): 1-30 చిత్రసీమ; 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, సుగంసంగీత్: 2-10 ఉ. వా: 2-20 స్వరమండల్. సరోద్: 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశము, 6-20 హై. బి.వలె: 7-00 తె.వా: 7-15 హై.బి రిలే 7-45 మ. రిలే, 8-30 ఢి. రిలే, 8-45 సుబద్ధసంగీత్; 8-50 ఈ రోజు పార్లమెంటు, 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 అఖిలభారత రూపక కార్యక్రమము; 10-00 వేణువు; 10-30 అం. వా; 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - బి

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

38.42 మీ (8355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం 6-30 హై ఎ.వలె; 7-45 సమాప్తి:

60.12 మీ (4990 కిలోసై.)

6-00 హై. ఎ.వలె, 9-00 ప్రసార సమాప్తి

42.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె, 1-00 తె రాజలక్ష్మి; 1-30 హై. ఎ వలె, 2-01 తె రాజలక్ష్మి; 2-30 సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సాయంత్రం : 6-00 హై ఎ. వలె, 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-00 తె వా: 7-15 గ్రామస్థులకు: 7-30 చిత్రసీమ, 7-45 హై. ఎ. వలె, 8-30 తె రాజలక్ష్మి 8-55 హై ఎ. వలె; 9-15 ఢి రిలే; 9-30 హై ఎ. వలె; 10-00 ఎన్ రామకృష్ణశాస్త్రి 10-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి. జన గణ మన.

మద్రాస్ - బి

294.3 మీ (1420 కిలోసై.)
66.98 మీ (4920 కిలోసై.)

ఉదయం : 6-40 అం. వా: 6-45 మంగళ గానం; 7-00 తె. వా: 7-15 సంగీత మంజరి; 7-30 వయొలిన్; 8-00 అం. వా: 8-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికుల కార్యక్రమం: 12-30 ప్రసార సమాప్తి.

1-00 ఎస్. వి. ప్రల్లా సంతానం; 1-30 అం. వా: 1-40 గీత మంజరి; 1-50 తె వా: 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం.వా: 6-05 ప్రాంతీయ శెయిదిగళ్, 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు అంగ్లం; 6-30 కార్యక్రమ వివరణ; 6-35 వీణ; 7-0 తె. వా: 7-15 వీణ, క్లారినెట్; 7-30 ఎస్. పి. ప్రల్లా సంతానం; 7-45 రాగం, తానం, పల్లవి : సంధ్యావందనం శ్రీనివాసరావు; 8-30 శ్రోతలు కోరిన పాటలు; 8-50 ఈరోజు పార్లమెంటు, 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 అంగ్లమున; 9-30 అఖిలభారత రూపక కార్యక్రమము (తెలుగు); 10-00 సంగీతామృతం; 10-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

ACCOUNT TEST

(Andhra Pradesh) Questions' Answers & Summaries are Available for Part I, II, Executive Officers, P W D,, & Zilla Parishad Tests, Apply to Account Test Institute - Madras - 8

వేలము నోటీసు

కృష్ణాజిల్లా, దివితాలూకా విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ కస్టడీలో యున్న ముర్రా జాతి ఆ దున్నను 12-4-65 వ తేదీ సోమవారం పంచాయతీ ఆఫీసు భవన ఆవరణలో సాయంత్రం 3 గంటలకు వేలం వేయబడును

Note: పాటలో పాల్గొనువారు డిపాజిట్టు రు 25/- చెల్లించవలయును. డిపాజిట్టు లేనివారిని పాటలో పాల్గొనుటకు అనుమతింపబడదు.

N. B : ఇతర వివరములు యీ పంచాయతీ కార్యాలయము పనిచేయు కాలమునందు తెలుసుకొనవచ్చును.

(సం.) సాదినేని సత్యనారాయణరావు,
కార్యనిర్వహణాధికారి,
విశ్వనాధపల్లి గ్రామ పంచాయతీ, 3-4-65.

టెండరునోటీసు

పావరగూడెం పంచాయతీ ఏరియా లో యీ దిగువ తెల్పిన పనులు చేయుటకు 30-6-65 వ తేదీలోగా పూర్తిచేయవలసి యున్నది. కాన సదరు పనులు చేయుటకు టెండర్లు పిలువబడినవి.

1. మెయిన్‌రోడ్డు సైడ్ గోడలు కట్టుటకు 1 అడుగు రోడ్డు ఎత్తు పెంచుట, ఎస్టిమేటు మొత్తం 5000/-
2. రింగ్‌రోడ్డు సైడ్ గోడలు కట్టుట 1 అడుగు రోడ్డు ఎత్తు చేయుట, ఎస్టిమేటు మొత్తం 3300/-

టెండరు డిపాజిటు 100 కి 10 చొప్పున చెల్లించాలి. మిగతావివయాలు పంచాయతీ ఆఫీసు వేళలయందు సర్‌పంచ్‌గారితో సంప్రదించవచ్చును.

ఇట్లు
మద్దుకూరి సత్యనారాయణ
సర్‌పంచ్, పావరగూడెం.

టెండరు నోటీసు

బాపట్ల తాలూకా మూలపాలెం గ్రామపంచాయితీలోగల 15 పెట్రోమాక్సు లైట్లు 1965-66వ సంవత్సరమునకు టెండరుదారే కిరోసిన్, వత్తులు స్వంత రిపేరుతోసహా లైట్లు వెలిగించుటకు ఈ దిగువ సంతకము చేసినవారిచేగాని లేక వారి అనుమతిపొందిన వారిచేగాని 15-4-65 వ తేదీ సాయంత్రము 3 గంటల వరకు సీలు టెండర్లు స్వీకరించబడిని అదే రోజు సాయంత్రము గం|| 3-30 ని|| లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. డిపాజిట్టులేని టెండర్లు స్వీకరింపబడవు. టెండరుకు సంబంధించిన షరతులు యితర వివరములు ఆఫీసు పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

చెల్లించవలసిన డిపాజిట్టు రు. 50/-

(సం) వి నాగభూషణం
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
మూలపాలెం.
31-3-65.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, ఏప్రిల్ 6

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 5-4-65వ అందజేసినఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220½ పౌనులు)

ధాన్యం		75 కి.	100
నంబర్లు :	విజయవాడ		రు. 45 00
"	కాకినాడ		45 00
"	చిత్తూరు		45 00
అక్కుళ్లు:	విజయవాడ		39 00
"	తాడేపల్లిగూడెం		39 00
"	కాకినాడ		39 00
"	అముదాలవలస		39 00
సన్నకృష్ణకాటుకలు :	తాడేపల్లిగూడెం		44 00
సన్నాలు:	అముదాలవలస		44 00
మొలకొలుకులు:	నెల్లూరు		46 00
మిల్లు బియ్యం			
నంబర్లు :	విజయవాడ		రు. 74 06
"	కాకినాడ		74 06
అక్కుళ్లు:	విజయవాడ		63 00
"	తాడేపల్లిగూడెం		63 00
"	కాకినాడ		62 00
"	అముదాలవలస		66 00
సన్నకృష్ణ కాటుకలు:	తాడేపల్లిగూడెం		67 76
నంబర్లు:	చిత్తూరు		79 67
సన్నాలు :	అముదాలవలస		67 76
మొలకొలుకులు :	నెల్లూరు		74 06
వేరుశనగ			
కాయలు	విజయవాడ		71 78
"	నంద్యాల		65 00
"	ఆదోని		66 87
"	విజయనగరం		—
పప్పు	విజయవాడ		106 25
"	నంద్యాల		115 00
"	ఆదోని		113 00
"	విజయనగరం		—
నూనె	విజయవాడ		219 80
"	నంద్యాల		217 00
"	ఆదోని		243 00
"	విజయనగరం		—
అపరాలు			
కందులు :	విజయవాడ		రు. 66 00
"	గుంటూరు		66 00
"	అముదాలవలస		—
మినుములు :	విజయవాడ		56 00
"	గుంటూరు		58 00
"	అముదాలవలస		54 85
పెసలు :	విజయవాడ		75 00
"	గుంటూరు		78 00
"	అముదాలవలస		73 65
శనగలు :	విజయవాడ		96 00
జొన్నలు			
అనంతపురం	తెల్లవి		—
నంద్యాల	పచ్చవి		52 00
బెల్లం			
అనకాపల్లి :	మొదటిరకం		58 50
"	మూడవరకం		42 80
చిత్తూరు	మొదటిరకం		50 67
"	మూడవరకం		38 67
జీడిపప్పు			
వేటపాలెం	అమెరికన్‌రకం		రు. 677 30
"	దేశవాళి		645 50
"	బద్దలు		573 70
"	ముక్కలు		436 40
మిర్చి			
82 ఒకటవ రకం	గుంటూరు		165 00
జి రెండు 2వ రకం	"		145 00
3 2 దర్జ రకం			—
నెయ్యి		పల్నాడు	దేశవాళి
గుంటూరులో		640 00	650 00
కొబ్బరికాయలు	వెయ్యింటికి ధరలు)	కొత్తవి	పాతవి
విజయవాడ		285 00	300 00
రాజమండ్రి		210 00	270 00
పాలకొల్లు		215 00	278 00
పసుపు			
దుగ్గిరాలలో	కొమ్ములు		రు. 102 50
"	కాన్పుడు		140 00
"	దుంపలు		75 00
కడపలో	కొమ్ములు		108 00
"	దుంపలు		71 00
జనపనార			
విజయనగరం	మొదటిరకం		—
	రెండవరకం		78 00
	మూడవరకం		74 66
ఆముదాలవలసలో	మొదటిరకం		—
	రెండవరకం		79 68
	మూడవరకం		75 49

గ్రీస్ భూకంపంలో 17 గురి మృతి

ఏథెన్సు, ఏప్రిల్ 5

దక్షిణ గ్రీసులోని మెగాలో నేటి ఉదయం సంభవించిన భూకంపంలో 17మందివరకు మరణించటం జరిగిందని గ్రీసుదేశీయాంగమంత్రిత్వ శాఖ నేడిక్కడ ప్రకటించింది.

ఈ భూకంపం గ్రీసులోని మూడు రాష్ట్రాలలో సంభవించింది. హెలికాప్టర్ల ద్వారా బాధితులకు సహాయాన్ని అందజేస్తున్నారు.

ఇలియా రాష్ట్రంలోని ఒక జిల్లాలో 250 ఇండ్లు పూర్తిగా కూలి పోయాయి, మరో 800 ఇండ్లు పాడయిపోయాయి

అరక్ అదియా రాష్ట్రంలోని ఒక పట్టణంలో నూటికి 95 ఇండ్లు నాశనమైపోయాయి

సుచాసింగ్ అప్పగింత వాయిదా

ఖాట్మండ్, ఏప్రిల్ 5

కైరాన్ హత్య కేసులో అనుమానితుడు సుచాసింగ్‌ను వశపరచే సమస్యపై జిల్లా కోర్టులో విచారణ ప్రారంభం కాలేదు. దీనికి సంబంధించిన పత్రాల పరిశీలనకై యింకా కొంతకాలం వేచి వుండవలసి వచ్చింది వచ్చే వారంలో విచారణ తేదీ నిర్ణయిస్తారు.

భూమి లోపల గుహలో 126 రోజుల నివాసం

అన్‌టున్ (ఫ్రెంచిఆల్ప్స్), ఏప్రిల్ 5

భూమి లోపల ఒక గుహలో 126 రోజులు ఒంటరిగానివసించి ఆంటోనీసెన్నీ అనే ఆయన నేడు బయటికి వచ్చారు.

భూమిలోపల గుహలో ఒంటరిగా ఇన్ని రోజులు ఈయన తప్ప ఇంతవరకు ప్రపంచంలో ఇంకొకరు నివసించలేదు. ఈయనకు బయటి ప్రపంచంతో అప్పుడప్పుడు తన శరీర పరిస్థితిని తెలిపేందుకు టెలిఫోనులో సంభాషించటం తప్ప మరేవిధమైన సంబంధాలు లేవు

ఈయన వయస్సు 36 సంవత్సరాలు. అనేక రోజులు ఒంటరిగా నివసించినందువల్ల మనస్సుపైన, శరీరంపైన దాని ప్రభావం ఏవిధంగా వుంటుందో పరిశీలించేందుకుగాను ఆయన ఇన్ని రోజులు భూమిలోపల గుహలో ఒంటరిగా నివసించారు. ఆల్ప్సు పర్వతాలు అడుగున 380 అడుగుల లోతునగల ఒక గుహలో సెన్నీ నివసించారు.

మూడుతెగలకు చెందిన ఆదిమ మానవులు

చికాగో ఏప్రిల్ 4

ప్రపంచ ప్రఖ్యాతిపొందిన మానవ శాస్త్రవేత్త ఒకరు పదిలక్షల సంవత్సరాలక్రితం ఏకకాలంలో ఒకేప్రదేశంలో మూడు భిన్నతెగలకు చెందిన ఆదిమమానవులు నివసించినట్లు సాక్ష్యాన్ని ప్రకటించారు.

చికాగో విశ్వవిద్యాలయం "మానవుని పుట్టుపూర్వోత్తరాల"ను గురించి నిర్వహించిన మూడురోజుల గోష్ఠిలో బ్రిటిష్ మానవ శాస్త్రవేత్త డాక్టర్ లీకే మనుష్యునిపోలికగలజీవుల యొక్క ఒకతలను తాను కనుగొన్నాననీ, అది ఇదివరలో లభించిన రెండుతెగలవాని కన్న భిన్నంగా వుందనీ అంటూ దానిని పిధేకాంథ్రోప్రెస్ అని పిలిచేరు.

అదే ప్రదేశంలో తవ్వకాలలో ఇంతక్రితం మనుష్యునికి సన్నిహితంగావున్న మరోరెండు గ్రూపుల జీవాల శరీరభాగాలను ఆయన కనుగొన్నారు. వానిని ఆయన జిన్‌జన్‌త్రోపస్, హోమో హేబిలిస్ అని పిలిచేరు.

శాసనసభ సమీక్ష

[2వ పేజీ తరువాయి]

నిర్మాణబోర్డు సభ్యుడు. ఆరు యిళ్ళలో ఒక యిల్లు పొందిన 'పెద్ద మనిషి' అయిన శ్రీ జలగం వెంకట్రావు బడ్జెట్‌పై సాధారణ చర్చ సందర్భంలో యిళ్ళ కేటాయింపును సమర్థించుకోడానికి విఫలయత్నం చేశారు పైపెచ్చు గృహ నిర్మాణబోర్డు సభ్యునిగా ఇది వరకు శ్రీ మగ్దుం మొహియుద్దీన్ వున్నప్పుడు అనేక అక్రమ పద్ధతులు జరగలేదా? అని ప్రత్యారోపణ చేయబోయారు కాని ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, బడ్జెట్‌పై సాధారణ చర్చకు సమాధానంయిస్తూ చేసిన సవాలును శ్రీ వెంగళ్రావుగాని, మంత్రులుగాని స్వీకరించి నిలబడటానికి సంసిద్ధ కాలేదు శ్రీ మగ్దుం గృహనిర్మాణబోర్డు సభ్యునిగా ఉండగా జరిగినట్లు చెప్పబడే అక్రమ పద్ధతులకు ఆయన బాధ్యత ఏమైనా ఉన్నట్లు రుజువైతే, శాసనసభ్యత్వానికి ఆయన రాజీనామా యిస్తారు. లేదా ఈ యిళ్ళ కేటాయింపు క్రమవిరుద్ధంగా జరిగినట్లు న్యాయ విచారణలో రుజువైతే శ్రీ వెంగళ్రావు మంత్రివర్గమూ రాజీనామా యివ్వడానికి సిద్ధంగా ఉన్నారా అని శ్రీ శ్రీకృష్ణ సవాలు.

మార్చి 5 వ తేదీన ప్రతిపక్షం చేసిన ఈ సవాలుకు ఎట్టి సమాధానం రాలేదు చివరకు మార్చి 16 వ తేదీన ఈ సమస్యపై ప్రతిపక్షం వాకౌట్ చేసింది. మంత్రివర్గం ఈ యిళ్ళ కేటాయింపుపై విచారణ జరపడానికి నిరాకరించినందుకు నిరసన ప్రదర్శించింది. ఆ రోజున మున్సిపల్ పద్దుపై చర్చకు మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య సమాధానం చెబుతూ ఈ ఆరుయిళ్ళ కేటాయింపుగురించి ముందుగా పత్రికలలో బహిరంగ ప్రకటన చేశామని బుకాయించారు

సభాహక్కుల తీర్మానం

దీనిపై ప్రతిపక్షం మార్చి 22న సభాహక్కుల తీర్మానాన్ని తీసుకొని వచ్చింది. కావాలని మున్సిపల్ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఈ యిళ్ళకేటాయింపు గురించి లేని ప్రకటనను చేసినట్లు చెప్పి సభను మభ్య పరిచారని ప్రతిపక్షం ఈ తీర్మానంలో స్పష్టం చేసింది. ప్రతిపక్షనాయకులు శ్రీ పిల్లలమర్రి, నేషనల్ డెమాక్రాటిక్ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం. స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాల నాయుడు ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగార్లు సంయుక్తంగా ప్రతిపాదించిన ఈ హక్కుల తీర్మానానికి మంత్రి శ్రీ ఆలపాటి సమాధానం చెబుతూ ప్రతిపక్షం తెచ్చిన అభియోగాన్ని కాదనలేక స్థితిలోపడి 'నేను సంజీవరెడ్డి నగర్‌లోని యిళ్ళన్నిటినీ ఉద్దేశించి పత్రికాప్రకటన జరిగిందని చెప్పాను కాని ఈ ఆరుయిళ్ళ గురించి ప్రత్యేకంగా నేను ఆమాట చెప్పలేదని" తప్పుకోజూశారు. కాని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వంకా సత్యనారాయణ మంత్రికి ఈ అవకాశం లేకుండా చేశారు. స్థూలంగా సంజీవరెడ్డి నగర్‌లోని యిళ్ళన్నిటి గురించి కాక, నిర్దిష్టంగా ఈ ఆరు యిళ్ళ గురించికూడా మార్చి 16 వ తేదీన మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య చెప్పారనీ, శాసనసభ ప్రసంగాల రికార్డులను, సభముందుకు తీసుకురావాలని కోరారు మంత్రి చెప్పినది వాస్తవంకాదని ప్రతిపక్షం ఐక్యకంఠంతో చాటింది. శాసనసభ "ఏది సత్యం?ఏదిసత్యం"అన్నప్రశ్ననుఎదుర్కొంది

ప్రసంగాల రికార్డులు

మార్చి 24 న శాసనసభ ప్రసంగాల రికార్డులను సభముందుకు తెచ్చారు. మంత్రి తన ప్రసంగంలో శ్రీ వంకా సత్యనారాయణ సూటిగా ఆరుయిళ్ళ గురించి చెప్పిన మాటలనే ఉదహరించుతూ మాట్లాడినట్లు అందులోవుంది

స్పీకరు శ్రీ బి. వి సుబ్బారెడ్డి మార్చి 24 వ తేదీన, మంత్రి చేసిన ప్రకటన సభా హక్కులకు భంగకరమా లేదా తేల్చి చెప్పడానికి ముందు సభ అంతా ఉద్రిక్తంగా ఉంది. ఆదే రోజు ప్రశ్నోత్తరాల సమయంలో ఒక కాంగ్రెస్ సభ్యుని ప్రశ్నకు మున్సిపల్‌శాఖ మంత్రి శ్రీ ఆలపాటి సమాధానం యిస్తూ గృహ నిర్మాణబోర్డు నిబంధనలను వ్రాత మూలకంగా సభకు సమర్పించారు. అందులో మధ్యరకం ఆదాయాల యిళ్ల నిర్మాణంఖరీదు రు30 వేలకు ఎట్టి పరిస్థితుల్లోను మించకూడదని ఖచ్చితంగావుంది.

శాసనసభ చరిత్రలో చిరకాలం జ్ఞాపకం ఉంచుకోదగిన విధంగా ఆనాడు ప్రతిపక్షం ప్రభుత్వపక్షంతో తలబడి హోరాహోరిని పోరాడింది.

మంత్రులుతాము రూపొందించిన నిబంధనలనే ఏవిధంగా ఉల్లంఘించుచున్నారో, తమ స్వార్థంకోసం ఏ విధంగా తప్పుడు వ్యాఖ్యానాలు చేస్తున్నారో సభావేదికపై నిరూపించారు. మంత్రి శ్రీ ఆలపాటి, ఇయనను సమర్థించబోయిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆనాడు సభలో అపహాస్యంపాలయ్యారు. స్పీకర్ కూడా మంత్రుల వ్యాఖ్యానాలతో భేదించుచూ మాట్లాడటంతో వారు నిరుత్తరులయ్యారు. యిప్పు నిర్మాణ దశలో ఉండగా కేటాయించకూడదు. కేటాయించకుండా ఆ యిళ్ళపై 30 వేలు మించి ఒక్కపైసా ఖర్చుపెట్టరాదు. అదీ నిబంధన ఉద్దేశ్యం. కాని ఈ ఆరుయిళ్ళ స్థలం,ఖరీదుకాకనే రు70నుండి 80 వేలు వరకు నిర్మాణ వ్యయం జరిగింది. అదీ వాస్తవం. మంత్రులు మరో పర్యాయం సభను మభ్యపెట్టడానికి తప్పు వ్యాఖ్యానాలు చేస్తున్నట్లు స్పష్టమైంది. దీనిపై రూలింగ్ ఇవ్వవలసిందని ప్రతిపక్షం కోరింది. కాని స్పీకరు రూలింగ్ యివ్వలేదు మంత్రులు ఈ విధంగా చేసినందుకు వారిపై తగు చర్య తీసుకోవాలని వేరే ప్రతిపాదనద్వారా కోరవచ్చునని స్పీకరు అన్నారు.

అంతటితో గృహనిర్మాణబోర్డునిబంధనపై చర్చ ముగిసి ఆ వెనువెంటనే సభాహక్కు తీర్మానంపై స్పీకరు నిర్ణయం ప్రకటించే సమయం వచ్చింది.

స్పీకరు సభాహక్కుల తీర్మానం త్రోసివేశారు ఒకానొకవేళ మంత్రులు అవాస్తవ ప్రకటన చేసినా అది సభాహక్కుల క్రిందకు రాదని అన్నారు.

"సత్యం వధ ధర్మం చెర"

మంత్రులు వాస్తవ ప్రకటనలు చేసి తప్పించుకొని పోవడానికి ఇది రాచమార్గం తెరవడమే కాగలదని ప్రతిపక్ష నాయకుడు ప్రకటించారు. యావత్తు ప్రతిపక్షం స్పీకరు రూలింగ్‌పై వాకౌట్ చేయటంతో సభయావత్తు కదిలిపోయింది.

స్పీకరు ఆసనంపైన "సత్యంవద ధర్మం చర" అని బోర్డు వుంది శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య దానికేసి వేలుపెట్టి చూపుతూ 'ఈ సభలో 'సత్యంవధ" అయింది సభా దర్పణంలో ధర్మం చెర" పట్టబడింది అని చెప్పి వాకౌటు చేశారు.

ఆ మరుసటిరోజు మార్చి 25 న శ్రీ మగ్దుం మరొకసారి ప్రకటనచేస్తూ యీ యిళ్ళను వెంటనే ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలని ప్రకటించారు

చివరకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మార్చి 30 వ తేదీన ఈ ఆరుయిళ్ళను హౌసింగ్‌బోర్డుకు స్వాధీన పరుస్తున్నట్లు ప్రకటించడంతో ప్రతిపక్షం ఈ సమస్యపై పూర్వ విజయాన్నిసాధించింది. —సశేషం

నీగ్రో ప్రదర్శకులపై బాష్పవాయు ప్రయోగం

కామ్‌డెన్, ఏప్రిల్ 5

వోటుహక్కులమోర్చా అనంతరం తిరిగి వెళ్ళిపో నిరాకరించిన 50 మంది నీగ్రోల మీద నేడు ఇక్కడ పోలీసులు బాష్పవాయువు నుపయోగించారు. పోలీసులకు నగర మేయర్ నాయకత్వం వహించారు

"మేము పోయేదిలేదు పొగబాంబులకు వెన్నిచ్చేదిలేదు" - అంటూ నీగ్రో ప్రదర్శకులు నినదించారు.

మొదట పోలీసులు ఎనిమిది పొగబాంబులు పేల్చేరు. ఉక్కిరిబిక్కిరి చేసే పొగలో కూడా నలుగురైదుగురు తప్ప ప్రదర్శకులందరూ నిలబడే వున్నారు. తరువాత బాష్పవాయువునుపయోగించారు. అప్పుడు ప్రదర్శకులు ఒక ఏభయి గజాలు వెనక్కి తగ్గారు.

దాని మీద మేయర్ బాష్పవాయువు నింకా ఉపయోగించారు. చివరకు నీగ్రోలు వెళ్ళిపోయారు.

నీగ్రోలను వోటర్లుగా చేర్చుకోవాలంటూ అలబామా అంతటా జరుపబడుతున్న వుద్యమంలో ఒక భాగంగా ఇక్కడ ఈ మోర్చా జరిగింది.

ఆఫ్రో ఆసియా సంఘీభావ సంస్థ

మే నెలలో ఆక్రాలో సమావేశం

కైరో ఏప్రిల్ 5

చైనా అభ్యంతరంచెప్పినా ఆఫ్రో ఆసియా సంఘీభావసంస్థ మూడవ మహాసభ ఘనా రాజధాని ఆక్రాలో మొదట అనుకొన్న ప్రకారమే మే 6 వ తేదీనుండి 16 వరకూ జరుగుతుందని అధికార పూర్వకంగా తెలుస్తూంది.

మొదట ఘనా చైనా ఒత్తిడికి లొంగి సమావేశాన్ని సెప్టెంబరు వరకూ వాయిదావెయ్యాలని శాశ్వత కార్యదర్శివర్గానికి తెలియపరచింది

కాని అది వెళ్ళిన 24 గంటల లోపుననే మొదట అనుకొన్న తేదీలనే ఖాయంచేస్తూ మరల టెల్లిగ్రాం పంపించింది.

జూన్‌లో అల్జీర్స్‌లో ఆఫ్రో - ఆసియా అగ్రనాయక సమావేశం జరుగుతుంది. దానికి ముందే జరుగుతుండడంచేత ఆక్రాసమావేశానికి ప్రత్యేక ప్రాముఖ్యం వున్నదని చెప్పబడుతూంది.

జైశుక్లాల్ హాథీపై ఆరోపణ చేసిన పత్రిక క్షమాపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

తనపై వచ్చిన ఆరోపణలను ప్రచురించిన వార్తా పత్రిక తన తప్పును ఒప్పుకొని క్షమాపణను తెలియచేసినందుకు దానిమీదట యెటువంటి చర్యలను గైకొనడం అవసరం లేదని హోంశాఖ స్టేట్‌మంత్రి జైశుక్లాల్‌హాథీ అనుకొన్నట్లు తెలుస్తున్నది

ఈ వార్తాపత్రికలో శ్రీ హాథీ డంబల్ అభివృద్ధిబోరుకు అధ్యక్షులుగా వున్నప్పుడు కాంట్రాక్టు యేర్పాటులో కొన్ని అవకతవకలు చేశాడని ప్రచురించిన వార్త పాఠకులకు తెలిసినదే.

వార్తాపత్రికవారు తమ క్షమాపణను తెలియజేసినందున దానిపై ఎట్టికేసులు పెట్టడం భావ్యం కాదని తాను అనుకొంటున్నట్టు తెలిసింది.

భద్రతా సంఘంలో తన సభ్యత్వంపై మలేషియా ప్రకటన

ఐరాస, ఏప్రిల్ 5

భద్రతా సంఘానికి తన ఎన్నిక సరైన విధానంలోనే జరిగిందని, జెకోస్లోవేకియా లేకపోయినందువల్ల యేర్పడ్డ ఖాళీలో యీ ఎన్నిక చేయడం జరిగిందని మలేషియా యీ రోజు ప్రకటించింది.

కామన్వెల్తు దేశాలకు యివ్వవలసిన ప్రాతినిధ్యం ప్రకారం తమదేశం ఎన్నిక కావడానికి ఎటువంటి అభ్యంతరం చెప్పడానికి వీలు లేదని ఐరాసలో మలేషియా ప్రతినిధి రాధాకృష్ణరమణి అన్నారు.

రైల్వేపనివారికి వేజ్ బోర్డు

(2 వ పేజీ తరువాయి)

[illegible] చేయడానికి వారికి సాధ్యంకాలేదు సి. బి. డి. శాఖ యిచ్చిన తప్పుడు రిపోర్టుల ఆధారంగా వారిని పనుల్లోనుంచి తీసివేశారు తిరిగి యిప్పటికీ సి బి డి నివేదికలకోసమే ఎదురు చూస్తున్నారు. సుప్రీమ్‌కోర్టు తీర్పు వచ్చిన మరునాడే ఒకతను రైల్వేబోర్డుకు దరఖాస్తు పంపుకున్నాడు ఇప్పటికీ ఆ దరఖాస్తు పెండింగ్‌లోనే వుంది అలాంటి కేసులే యింకా చాలా పెండింగ్‌లో వున్నవి

148 వ సెక్షన్ ఒక కేసుపై తీర్పు యివ్వబడింది. తరువాత ఆ నంబరుమార్చి 147 చేశారు. ఇది చట్ట విరుద్ధం. రైల్వేబోర్డువారు న్యాయ సలహా తీసుకొని యీ ట్రిబ్యునల్ ఆరు సంవత్సరాల ముందుగానీ ఆపీలుకు ముందుగాని తీసివేసిన వారికి మాత్రమే తిరిగి ఉద్యోగాలివ్వాలని నిర్ణయించారు. వారిలాంటి నిర్ణయానికి రావడం ఎలా జరిగిందో అర్థం కాకుండా వుంది. సర్వీసునుండి తొలగింపబడిన వుద్యోగి అది జరిగిన ఒకమాసం వ్యవధిలో అప్పీల్ చేసుకుంటాడు రైల్వే బోర్డు నిర్ణయంద్వారా చాలామంది తిరిగి వుద్యోగానికి అనర్హులు చేయబడ్డారు.

1952, 1956 సంవత్సరాలలో జాతీయ భద్రతానిబంధనలక్రింద వుద్యోగాలనుండి తొలగించబడ్డవారు యింకా చాలామంది వున్నారు. వారందర్నీ 147 సెక్షన్‌క్రింద తొలగించినట్లుగానే పరిగణించాలని సుప్రీంకోర్టు తీర్పుయిచ్చింది అందుకని వారందరికీ అదే నిబంధన వర్తిస్తుంది 148వ సెక్షన్‌రాజ్యాంగ విరుద్ధం, 1950లో రాజ్యాంగం అమల్లోకి వచ్చినదరిమిలా ఆ సెక్షన్‌చెల్లదు రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దరిమిలా ఆ సెక్షన్‌క్రింద తొలగించబడిన వారందర్నీ తిరిగి పనుల్లోకి తీసుకోవాలి. వారిలో కొందరు మరణించి వుండవచ్చు, మరికొందరికి వయస్సు పైబడి వుండవచ్చు. మరికొందరు పనిచేయడానికి యిష్టపడక పోవచ్చు యేదియేమయినా, వారందరికీ వుద్యోగార్హత విధిగా కల్పించాలి.

సికింద్రాబాద్ సమ్మె

1960 లో సికింద్రాబాద్‌లో ఒక సమ్మె జరిగింది. అప్పటి కేసులు 24 యీ నాటికీ అపరిష్కృతంగా వున్నవి ఆ విషయం ప్రస్తుత రైల్వేమంత్రికీ, ఆ నాడు రైల్వేమంత్రులుగావున్నవారికీ వ్రాశాను. రామ్‌సుభాగ్ సింగ్‌గారికి వ్రాశాను. అయినా ఫలితం లేకపోయింది.

ఆ కార్మికులపై కొన్ని ఆరోపణలు చేయబడ్డవి దిష్టిబొమ్మలను తగులబెట్టడంవంటి కొన్ని అవాంఛనీయమైన ఘటనలు జరిగాయని నేను మంత్రులకు వ్యక్తిగతంగా వివరించాను

అయితే యిప్పుడు ఉద్యోగాలనుండి తొలగించబడి వున్నవారు ఆ ఘటనలకు బాధ్యులైన వ్యక్తులు కారు. వీరు యూనియన్ శాఖ కార్యవర్గ సభ్యులు, కార్మికుల గౌరవాన్నీ ఆదరణనూ పొంది పేరు ప్రతిష్ఠ ఉన్నవారే తరచు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడుతుంటారు.

ఒక సి బి డి. ని కొట్టారని వారిపై ఆరోపణవుంది. సమ్మె చేస్తున్న కార్మికుల మీటింగ్‌లోకి, తానూ కార్మికుడ్నేనని నటిస్తూ ఒక సి. బి. డి. వచ్చి కూర్చున్నాడు సమ్మె దారులు అతణ్ణి కొట్టారు, ... వారి పరిస్థితి ఈనాడు చాలా దారుణంగా వుంది, వాళ్ళ కుటుంబాలు చాలా బాధలను పడుతున్నవి అందుకని వారందర్నీ తిరిగి పనుల్లో పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

చిత్తరంజన్ యూనియన్ గుర్తింపు సమస్య

చిత్తరంజన్‌లోకోవర్క్స్‌యూనియన్‌గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నది ఆ యూనియన్‌లో మొత్తం పనివారిలో 50శాతానికిపైగా సభ్యులు ఫ్యాక్టరీలోని షాప్ కౌన్సిల్, క్లబ్బు లైబ్రరీ మొదలైన అనేక సంస్థలకు ఆ యూనియన్ ప్రతినిధులే ఎన్నికైనారు అయినా బోర్డుయింతవరకు ఆ యూనియన్‌ను గుర్తించడంలేదు యూనియన్‌లోనుంచి బైటివారిని తీసివేస్తే గుర్తింపు యిస్తామన్నారు. ఫ్యాక్టరీ మాజీ వుద్యోగి శాసనసభ్యుడు అయినప్పటికూడా ఒకాయన మాత్రమే ఆ యూనియన్‌లో వున్న బైటి వ్యక్తి. ఇప్పుడు ఆయన లేరు శ్రీ పాటిల్ (రైల్వేమంత్రి) యిప్పటికైనా ఆ యూనియన్ గుర్తింపు సమస్యను పరిశీలించగలరని ఆశిస్తున్నాను.

పని భారాలు

పూర్వం చిన్న జంక్షన్‌ల షంటింగ్ యార్డ్సులో ఒక జమేదారు. సాధారణంగా ఒక పాయింట్స్‌మెన్ మరో కప్లింగ్ పోర్టరు వుండేవారు ఇప్పుడేమో జమేదార్ పైన షంటింగ్ మాస్టర్, ఒక అసిస్టెంట్ ఒక ఫోర్మన్, వీరందరి పనిని తనిఖీచేసే స్టేషన్‌మాస్టరు వుంటున్నారు ప్రాథమికమైన విధులను నిర్వర్తించే కప్లింగ్ పోర్టరు పాయింట్స్‌మెన్‌ల పనిభారం చాలా పెరిగింది. వారిపై నవుంటూ ఆదేశాలిచ్చే వారిసంఖ్య పెంచారు ప్రాథమికమైన పనిచేసేవారు శారీరకంగాహెచ్చుశ్రమచేయాల్సి వస్తున్నది వాగెన్లు పూర్తిగా ఆగిన తరువాతనే వాటిని హుక్ చేయాలనే నిబంధనవుంది. పనిభారం పెరిగి ఆ నిబంధన పాటించడం అసాధ్యమౌతున్నది ఈ కప్లింగ్‌పోర్టర్లు గనుక నిబంధన మేరకే పనిచేస్తామని పట్టుబడితే. జంక్షన్‌లలో పని పూర్తిగా స్తంభించిపోతుంది. వారి పని పరిస్థితి దర్యాప్తు చేసేటందుకు ఒక కమిటీని నియమించాలి.

సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి

సికింద్రాబాద్‌లోని గాంధీ హాస్పిటల్ గురించికూడా కొంత చెప్పాలి. ఆ ఆసుపత్రి రైల్వే షంటింగ్ యార్డును ఆనుకునే వుంది. ఆది రోగులకు చాలా బాధాకరంగా వుంది. ఆ ఆసుపత్రిని మరోచోటికి మార్చించి, ఆ బిల్డింగ్‌ను కొత్త రైల్వేమండలం కార్యాలయానికి తీసుకొనేటందుకు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతించాలని కోరుతున్నాను.

సోషలిస్టుదేశాలతో వర్తకాభివృద్ధి పట్ల శ్రీ రంగా కంగారు

భారతదేశ సాంఘిక వ్యవస్థకు ముప్పు రానున్నదని లోక్‌సభలో గగ్గోలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

"పశ్చిమదేశాలతో భారతదేశ వర్తకసంబంధాలు బలపడితే భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఎట్టి ఉపద్రవంరాదు కాని సోషలిస్టు దేశాలతో వర్తకాభివృద్ధి విషయంలో ఆ విధంగా చెప్పలేము" అని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎన్ జి రంగా నేడు లోక్‌సభలో వాణిజ్యశాఖ పద్దుపై చర్చలో కమ్యూనిస్టు సెనుభూతాన్ని మరోసారి లేవనెత్తారు.

ఉభయ ప్రాంతాలతో భారతదేశ వర్తకాభివృద్ధికి తాను హర్షించుతున్నానని ఒక వైపు చెబుతూనే శ్రీ రంగా పై విధంగా అన్నారు.

"పశ్చిమదేశాలతో వర్తకంవలన భారతదేశ ఆర్థిక విధానం తల్లక్రిందులు అవదు. కాని కమ్యూనిస్టు దేశాలతో వర్తకంవిషయంగురించి ఆదేవిధంగా చెప్పలేము. అమెరికా తన పి. ఎల్. 480 నిధులను భారతదేశంలో తన యిష్టం వచ్చినట్లు ఉపయోగించడానికి వలను పడదు కాని కమ్యూనిస్టు దేశాలనుండి మన దేశానికి డబ్బు ఏ మార్గాల ద్వారా వస్తున్నదో మాత్రం తెలియడంలేదు, భారతదేశ సామాజిక ఆర్థిక విధానానికి భంగం కలగకుండా ఉండే టందుకుగాను ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించాలి" అని శ్రీ రంగా అన్నారు.

మన దేశంలో పరిశ్రమలు స్వయం పోషకంగా ఉండవలసిందేకాని వాటికి కావలసిన ఉపకరణాలను విదేశాలనుండి దిగుమతి చేసుకోడానికి అవకాశంఉండాలి. ఈ విషయంలో ప్రస్తుతం అనుసరించుచున్న విధానం మాత్రం సరిగాలేదు,అన్నారు వాణిజ్యాన్నిపరిశ్రమలను వేర్వేరు శాఖలుగా విడదీయడం తగదనీ, ఈ రెంటినీ ఒకశాఖ క్రిందకు తీసుకొనివచ్చి ఒక క్యాబినెట్ హోదాగల మంత్రిని నియమించాలనీ అన్నారు.

శ్రీ వి. బి. గాంధి (కాం) మాట్లాడుతూ గత ఆరు ఏడు సంవత్సరాలుగా మన విదేశీ వర్తకం అభివృద్ధి చెందుతూందని అన్నారు, విదేశాలకు విక్రయించే వ్యాపారస్తులకు అందుకు తగు ప్రోత్సాహాలను కల్పించాలని అన్నారు.

శ్రీమతి అక్కమ్మదేవి (కాం) తేయాకుపై ఎక్సైజు సుంకం, ముఖ్యంగా చిన్న ఉత్పత్తిదార్లపై తగ్గించాలని అన్నారు.

పీటర్ అల్వారిస్ (సో. ఎస్. పి.) ప్రపంచ మార్కెట్లో ముడి సరకుల ధరలు పడిపోయే సూచనలు కనబడుతున్నవని అన్నారు. భారతదేశం ఎక్కువగా ముడిసరకులను ఎగుమతి చేసే దేశమనీ పారిశ్రామిక సరకుల ఎగుమతి విషయంలో భారతదేశం అభివృద్ధిపొందిన దేశాలతో సరితూగలేదనీ అన్నారు అందుచేత భారతదేశం ఆసియా, ఆఫ్రికా దేశాలతో వర్తక సంబంధాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.

శ్రీ ఓఝా (కాం) ప్రత్తి విత్తనాలతో సట్టా వ్యాపారాన్ని నిషేధించాలన్నారు.

శ్రీ బి. ఎమ్. త్రివేది (జనసంఘ్) మధ్యప్రదేశ్‌కు పరిశ్రమలను కేటాయించడంలో అన్యాయం జరుగుతూందన్నారు.

శ్రీ హెచ్. సి. హెడా (కాం) విదేశాలతో కలిసి మనదేశంలో పరిశ్రమలు నెలకొల్పడం కంటే విదేశీ ఋణాలు తెచ్చుకోవడం మంచిదన్నారు.

శ్రీ హేమ్‌రాజ్ (కాం) పంజాబు, హిమాచల్ ప్రదేశాలలో తేయాకు తోటలు పెంచాలన్నారు,

శ్రీ యశ్‌పాల్ సింగ్ (కాం) ఖాదీ పరిశ్రమను ఆధునికం చేయాలన్నారు.

శ్రీ అబ్దుల్ వహీద్(కాం) తోళ్ళ చర్మ పరిశ్రమను అభివృద్ధి చేయాలన్నారు

శ్రీ కె కె వారియర్ (కమ్యూ) కేరళలో పీచు పరిశ్రమను ప్రోత్సహించాలన్నారు

చేపల పరిశ్రమను అభివృద్ధి చేయడానికి ఒక చేపల కార్పొరేషన్‌ను ఏర్పరచాలన్నారు



గుంటూరులో జరుగుతున్న ఈస్టరన్ సర్కస్‌లో ఒక దృశ్యం

భారత్‌కు యిచ్చే అమెరికా విమానాల గురించి తెగని మీమాంస

న్యూయార్క్, ఏప్రిల్ 6

భారతదేశం రక్షణ పాటవాన్ని పెంపొందించేటందుకు ఎలాంటి విమానాలను యివ్వాలో తాము యింకా ఒక నిర్ధారణకు రాలేదని అమెరికా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ పత్రికలవారితో చెప్పారు.

పోలీసుకుటుంబముల సంక్షేమనిధి సహాయార్థం
చలనచిత్ర చక్రవర్తి
శ్రీ ఎన్. టి. రామారావు
ఆధ్వర్యంక్రింద
మీ అభిమాన సినీతారలచే
బ్రహ్మాండమైన వినోద ప్రదర్శనములు

సినిమారంగంలో శిఖరాగ్రము అందుకున్న తారలచే జరుపబడు ఈ డ్రామాలు, నాట్యములు, సంగీత ప్రదర్శనములు తప్పకచూచి ఆనందించండి.

1. "దంత వేదాంతం" రచన భమిడిపాటి రాధాకృష్ణ.
పాల్గొనువారు : శ్రీ ఎస్ వి. రంగారావు, శ్రీమతి ఛాయాదేవి మొ||
2. " రచన : రావి కొండలరావు
పాల్గొనువారు : శ్రీ పద్మనాభం, కుమారి గీతాంజలి మొ||
3. 'ఒథెల్లో' రచన : షేక్స్‌పియర్
పాల్గొనువారు : శ్రీ ముక్కామల, కుమారి వాసంతి.
4 "కోడి పుంజులు" రచన : శ్రీ డి. వి నరసరాజు
పాల్గొనువారు : శ్రీ రేలంగి, శ్రీ రమణారెడ్డి, శ్రీమతి గిరిజ
5. నాట్య కార్యక్రమం
పాల్గొనువారు : శ్రీమతి రాజసులోచన, బేబి సుచరిత
6. 'తుఫాను' రచన : పులుగుండ్ల రామకృష్ణయ్య
పాల్గొనువారు : శ్రీ రాజనాల, కాంతారావు మొ||
7. పోలీసు రామన్న" రచన : శ్రీ సముద్రాల (జూనియర్)
పాల్గొనువారు : కుమారి జమున, పద్మశ్రీ నాగయ్య మొ||
8 "సంగీతం" శ్రీ ఘంటసాల, శ్రీమతి జానకి.

గుంటూరు : 24-4-65 సా|| 6 గం.
హైదరాబాద్ : 25-4-65 సా|| 6 గం.
రేట్లు : రు. 25, రు. 10
ఆర్గనైజింగ్ కమిటీ.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్ ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర అచ్చు ప్రెస్, విజయవాడ 4 [illegible]